నేటి దినపత్రిక సూర్య ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
ఆదివారం
02-3-2025
పేజీలు 14



# అప్పన్న ఆలయంలో నేత్రపర్వంగా సహస్రనామార్చన

విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. సహస్ర నామార్చనలో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. తదుపరి స్వామివారి అంతరాలయ దర్శనమునకు అనుమతించారు.



## పెన్షన్లు పంపిణీ శతశాతం పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టరు విజయ కృష్షన్

వార్త 2లో..

# ఎయూ ఉపకులపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన ఉపకులపతిగా ఆచార్య జి.పి రాజశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలోని వైస్ ఛాన్సర్ కార్యాలయంలో ఆయన లాంచలంగా బాధ్యతలను చేపట్టారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చేరుకున్నాయన. ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, వర్సిటీ వ్యవస్థాపక ఉప కులపతి కట్టమంచి రామలింగారెడ్డి ల విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అనంతరం కార్యాలయంలో బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్ బాబు, రిజిస్ట్రార్ ఆచార్య ఇ.ఎన్.ధనుంజయరావు ప్రిన్సిపాల్స్ ఇతర అధికారులు పాల్గొన్నారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఏయూ కళాశాలల ప్రిన్సిపాల్స్, డీన్లు ఇతర అధికారులతో అకడమిక్ సెనేట్ మందిరంలో సమావేశం అయ్యారు.

**నిరాడంబరంగా బాధ్యతల స్వీకరణ....**

ఆచార్య రాజశేఖర్ పదవి బాధ్యతల స్వీకరణ నిరాడంబరంగా నిర్వహించారు అధికారులు ఎవరూ పూల బొకేలు, శాలువాలు, బహుమతులు తీసుకురావద్దని ముందుగానే సర్కులర్ సైతం పంపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం అధికారులు, సిబ్బంది నుంచి ఆయన శుభాకాంక్షలు అందుకున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆచార్య రాజశేఖర్ అవినీతికి స్థానం కల్పించమంటూ విజిలెన్స్ ప్రతిజ్ఞను చేశారు. పారదర్శకంగా, అవినీతి రహితంగా విశ్వవిద్యాలయ నిర్వహణ జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అనంతరం పరిశోధకులకు సంబంధించిన పలు దస్త్రాలపై ఆయన సంతకాలు చేశారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన విధినిర్వహణలో నిమగ్నమయ్యారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా పనిచేస్తానని తెలిపారు.



**సమిష్టిగా పని చేద్దాం... అభివృద్ధి దిశగా నడిపిద్దాం....**

ఆంధ్ర విశ్వవిద్యాలయాలు ఆచార్యులంతా సమిష్టిగా పనిచేస్తూ ఏ.యు ని అత్యుత్తమంగా తీర్చిదిద్దడం భాగం కావాలని వైస్ ఛాన్సర్ ఆచార్య రాజశేఖర్ పిలుపునిచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన ప్రిన్సిపాల్స్, డీన్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్యతే మన బలమని చెప్పారు. కేంద్రీయ విద్యాసంస్థల కన్నా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎంతో పెద్దదని అన్నారు. ఎందరో మహనీయులు కృషి, స్ఫూర్తి ఫలితంగా నేడు యూనివర్సిటీ ఎంతటి ఉన్నత స్థానాల్లో నిలిచిందని చెప్పారు. అందరి సహకారం, ఆశీస్సులు తనకు కావాలని కోరారు. ప్రభుత్వం తనకి బాధ్యతను అపగించిందని అన్నారు. పదవుల కంటే అకడమిక్స్ ఎంతో ప్రధానమని చెప్పారు. ఈ ప్రక్రియలో చాలా సవాళ్లు ఉన్నాయని, విద్య లో అనేక సంస్కరణలు చోటు చేసుకుంటాయని చెప్పారు. నేడు అధునాతన సాంకేతికతలు విస్తృతంగా అభివృద్ధి చెందుతున్నాయని, అదే సమయంలో కోర్ సబ్జెక్టులను విస్మరించడం సరికాదని చెప్పారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను కల్పిస్తూ అవసరమైన కరికులం రూపకల్పన చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విశ్వవిద్యాలయాన్ని కేంద్రీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలతో సమన్వయం చేస్తూ వనరులు, నిధులు పెంపొందించే దిశగా కృషి చేస్తామని అన్నారు.ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది సంవత్సరంలోకి వెళుతోందని దీనికి అవసరమైన ప్రణాళికను రూపొందించి సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.

**ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు అనుసంధానం చేస్తాము**

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని గ్రామీణ ప్రాంతాలకు

..మిగతా 2లో

## జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి



శ్రీకాకుళం,మార్చి 01, మేజర్ న్యూస్:

శ్రీకాకుళం గ్రామీణ మండలం, తండేవలసలో ఉన్న జిల్లా పోలీసు శిక్షణా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సందర్శించారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో ట్రైన్ పోలీస్ కానిస్టేబుల్ రానున్న రోజుల్లో శిక్షణ పొందేందుకు శిక్షణ కేంద్రంలో మైదానం, మౌలిక వసతులు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలనీ జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు. శిక్షణా కేంద్రంలో మైదానాన్ని, తరగతి గదులు,బ్యారెక్స్, మంచి నీటి సరఫరా, భోజనం,స్నానపు గదులు ఇతర మౌలిక సదుపాయాలు, వసతులు ను జిల్లా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శిక్షణ నిమిత్తము అవసరమగు వస్తుసామగ్రి, మౌలిక సదుపాయాలు వివరాలను అదేవిధంగా ఎటువంటి మరమ్మతులు ఉన్న యెడల తక్షణమే ప్రతిపాదనలు జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని సంబంధిత అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు.సిబ్బంది వివరాలు పై ఆరా తీసి శిక్షణ కేద్రంలో తరగతి గదులను, భోజనం గదులను,బ్యారక్ లను,స్నానపు గదులను పరిశీలించి అదనంగా చేయవలసిన ఏర్పాట్లు గురించి అదనపు ఎస్పితో కలిసి జిల్లా ఎస్పీ అధికారులకు పలు సూచనలు చేశారు.శిక్షణ కేంద్రంలో పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఆదనపు ఎస్పీ కెవి రమణ,సీ.ఐ.కృష్ణ మూర్తి, ఆర్ఐ నర్సింగా రావు, పోలీస్ హౌసింగ్ ఏ.ఈ . తరుణ్,ఎస్సై రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పనితీరు మెరుగుపర్చుకోకపోతే

# క్రమశిక్షణా చర్యలు తప్పవు

- సచివాలయ ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిక
- దయాళ్ నగర్ -1, 2 వార్డు సచివాలయాల ఆకస్మిక తనిఖీ, సేవలపై గంటన్నర సేపు ఆరా
- సచివాలయాలకు వచ్చే ప్రజలతో సఖ్యతగా మెలగాలని, సత్వర సేవలందించాలని ఆదేశాలు



విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

పనితీరు మెరుగుపర్చుకోకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని సచివాలయ ఉద్యోగులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. శనివారం ఉదయం విశాలాక్షినగర్ పరిధిలోని దయాళ్ నగర్ -1, 2 వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సుమారు గంటన్నర సేపు అక్కడే ఉన్న కలెక్టర్ వివిధ అంశాలపై, సేవలపై, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటిస్తున్నారా లేదా, వారి కర్తవ్యాలను విధిగా నిర్వర్తిస్తున్నారా లేదా అనే అంశాలపై పరిశీలన చేశారు. హాజరు పట్టీలను, ప్రగతి నివేదికలను సునిశితంగా పరిశీలించారు. ప్రజల నుంచి వచ్చిన వినతులకు సకాలంలో పరిష్కారం చూపుతున్నారా, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారా అనే కోణంలో సూక్ష్మ స్థాయి పరిశీలన చేశారు. ప్రభుత్వ నిర్దేశించిన కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల నిర్వహణలో ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఒక్కొక్కరి లాగిన్ ఓపెన్ చేయించి పెండింగ్ లో ఉన్న వినతులను పరిశీలించారు. జాబ్ చార్ట్ ఆధారంగా ప్రతి ఒక్కరూ పని చేస్తున్నారా లేదా అని ఆరా తీశారు.

**విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదు...**

తనిఖీలో భాగంగా వివిధ అంశాలపై సచివాలయ ఉద్యోగులు వెనుకబడి ఉండటాన్ని, నిర్లక్ష్య ధోరణిని

..మిగతా 2లో

## అచ్చుతాపురం ఎస్ఇజెడ్‌లో ప్రమాదం

ఎవరెక్స్ డ్రగ్స్ పరిశ్రమ లో రసాయనాల మీద పడి ఇద్దరు కార్మికులకు గాయాలు



2లో

# ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 1, మేజర్ న్యూస్

విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం అచ్చుతాపురంలో గల ప్రశాంతి జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసారు. పరీక్షా కేంద్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, కళాశాలలో విద్యార్థులకు చేసిన ఏర్పాట్లను గూర్చి అడిగి

..మిగతా 2లో



## అన్నీ ఉన్నా... మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి...!

వైద్యాధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూటి ప్రశ్న

అక్టోబర్ - జనవరి పిరియడ్ లో జరిగిన మరణాలపై సమీక్ష, పలు అంశాలపై దిశానిర్దేశం



విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

అన్ని రకాల సదుపాయాలు, వసతులు, ఆధునిక సాంకేతిక వైద్య పరిజ్ఞానం ఉన్నప్పటికీ మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని

..మిగతా 2లో

## పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 01 , మేజర్ న్యూస్ :

ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. శనివారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో విజయనగరం పట్టణంలోని శ్రీ చైతన్య,

..మిగతా 2లో

## సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబిలీ వేడుకలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యుటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజుకు ఆహ్వానం

నర్సీపట్నం మార్చి 1 మేజర్ న్యూస్:

సింగపూర్ తెలుగు సమాజం ( సింగపూర్ తెలుగు కల్చరల్ సొసైటీ) ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారిని స్పీకర్ ఛాంబర్‌లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 1975లో స్థాపితమైన ఈ సంఘం గోల్డెన్ జూబిలీ వేడుకలను ఏప్రిల్ 2025లో ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సమాజ అధ్యక్షుడు బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కాకర్ల మహేష్ చౌదరి స్పీకర్

..మిగతా 2లో





# పెన్షన్లు పంపిణీ శతశాతం పూర్తిచేయాలి

## జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్

**అనకాపల్లి ప్రతినిధి, మార్చి 1, మేజర్ న్యూస్ :**

ఎన్ టి ఆర్ భరోసా పింఛన్ల పంపిణీ మొదటి రోజే శత శాతం పూర్తిచేయాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. శనివారం మునగపాకలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు పాల్గొని లబ్దిదారులకు పించన్లు అందించారు. విభిన్న ప్రతిభావంతుల పెన్షను పొందుతున్న ఆడారి పల్లవి, ఆడారి మహేష్ నాయుడు, వృద్దాప్య పెన్షను పొందుతున్న ఆడారి అప్పలనాయుడు, ఆడారి జగ్గయ్యమ్మలకు పెన్షన్లు అందించారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. జిల్లాలో జరుగుతున్న పెన్షన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రోజెక్టు డైరెక్టరు కె.శచీదేవి, మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా ఉద్యానశాఖ అధికారి జి. ప్రభాకరరావు, తహశీల్దారు ఉమామహేశ్వరరావు, మండల అభివృద్ధి అదికారి ఎమ్. ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియేట్ పరీక్షా కేంద్రం ఆకస్మిక తనిఖీ

(మొదటి పేజీ నుంచి)

తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాకపోడం గమనించి వారి వివరాలను సంబంధిత కళాశాలలకు పంపించి, వారు పరీక్షలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి. సుజాతను జిల్లా కలెక్టరు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియెట్ విద్యాశాఖ అధికారి బి. సుజాత, పరీక్షల చీఫ్ సూపరింటెండెంటు ఎస్. కుసుమావతి, డిపార్టుమెంటల్ అదికారి కె. సురేష్ కుమార్

# అచ్చుతాపురం ఎస్ ఇ జెడ్ లో ప్రమాదం

## ఎవరెక్స్ డ్రగ్స్ పరిశ్రమ లో రసాయనాల మీద పడి ఇద్దరు కార్మికులకు గాయాలు



**అనకాపల్లి ప్రతినిధి, మార్చి1, మెజర్ న్యూస్:**

అచ్చుతాపురం ఎస్ ఈ జెడ్ ఎవరెక్స్ డ్రగ్స్ ఫార్మా పరిశ్రమలో రసాయనాలు పడి తీవ్ర గాయాలకు గురైన ఘటన శనివారం చోటుచేసుకుంది. గాయపడిన వారిని అచ్చుతాపురం లో గల ఒక ఆసుపత్రి లోచికిత్స పొందుతున్నారు. గాయ పడిన కార్మికులు సివ్వం. రాజేశ్వరరావు, పల్నాటి. పెంటయ్య నాయుడు లు ను పలు ప్రజా సంఘాల నాయకులు పరామర్శించి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించి, నష్టపరిహారం ఇవ్వాలని యాజమాన్యం ను డిమండ్ చేశారు. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా నివారించవలసిన అధికారులు ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి తప్ప ప్రమాదాలు జరగకుండా భద్రత ప్రమాణాలు పాటించడంలో తీవ్రంగా విఫలం చెందుతున్నారు.పరిశ్రమల్లో భద్రత ఆడిట్లు సక్రమంగా జరగడం లేదు అని అందువల్ల ఇలాంటి ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయని ఈరోజు జరిగిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు .

# పనితీరు మెరుగుపర్చుకోకపోతే

# క్రమశిక్షణా చర్యలు తప్పవు

గుర్తించిన కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. అన్ని సదుపాయాలు కల్పించినప్పటికీ ప్రజలకు సేవలు అందించటంలో ఎందుకు వెనుకబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వీడాలని, సేవలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాలని, సచివాలయాలకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని వీలైనంత త్వరగా పరిష్కారం చూపాలని హితవు పలికారు. ప్రభుత్వం నిర్దేశించిన కార్యక్రమాలు చేపట్టడంతో ఉత్సాహం ప్రదర్శించాలని, ఉత్తమ ఫలితాలు సాధించాలని పేర్కొన్నారు. ఎం.ఎస్.ఎం.ఈ సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని, హౌస్ హెల్డ్ మ్యాపింగ్ ను పక్కాగా చేపట్టాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించినా, సమయపాలన పాటించకపోయినా, లక్ష్యాలను చేరుకోవటంలో మందగమనం పాటించినా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. అప్పగించిన పనిని సకాలంలో పూర్తి చేయాలని, నివేదికలను సక్రమంగా అందజేయాలని సూచించారు.

# అన్నీ ఉన్నా... మాతాశిశు మరణాలు ఎందుకు సంభవిస్తున్నాయి...!

(మొదటి పేజీ నుంచి)

వైద్యాధికారులను, సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. గత ఏడాది అక్టోబర్ నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో జిల్లాలోని వివిధ ఆసుపత్రుల పరిధిలో చోటుచేసుకున్న మాతాశిశు మరణాలపై శనివారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో ఆయన సుదీర్ఘంగా సమీక్షించారు. ఒక్కొక్క ఘటన తాలూక పూర్వపరాలను తెలుసుకున్నారు. ఈ నాలుగు నెలల కాలంలో మొత్తం ఎనిమిది దుర్ఘటనలు చోటు చేసుకున్నాయని, అందులో ఐదుగురు తల్లులు, ముగ్గురు పిల్లలు వివిధ అనారోగ్య కారణాలతో మృత్యువాత పడ్డారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పి. జగదీశ్వరరావు వివరించారు. ఆయా రోగుల విషయంలో వైద్యులు పాటించిన నియమాలు, తీసుకున్న చర్యలు, ఇతర అంశాల గురించి కలెక్టర్ కు నివేదించారు. నాలుగు నెలల కాలంలో సంభవించిన మాతాశిశు మరణాలపై కలెక్టర్ స్పందిస్తూ... ఆధునిక వసతులు ఉన్నప్పటికీ ఇలా జరగటం శోచనీయమని విచారం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కావడానికి వీల్లేదని నిర్దేశించారు. రోగుల స్థితిగతులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, దానికి తగ్గ చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఆధునిక వసతులు కలిగిన ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు ఉన్నాయని, ఇలాంటి చోట మనుషుల్ని కోల్పోవడం బాధాకరమని, దీనిపై వైద్యాధికారులు, సిబ్బంది పునఃపరిశీలన చేసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే వైద్యపరమైన సేవలపై ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు కచ్చితంగా తెలియపరచాలని వైద్యాధికారులను ఆదేశించారు. అలాగే రోగితో పాటు వచ్చే సహాయకులకు కూడా అన్ని విషయాలు తెలియపరచాలని, మెడికేషన్ పై అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రయివేటు ఆసుపత్రుల నిర్వాహకులు, వైద్యులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఉండే సిబ్బంది గ్రామ, వార్డుల పరిధిలో నూతనంగా వివాహం చేసుకున్న మహిళలను ముందుగానే కలిసి, ఇలాంటి అంశాలపై కౌన్సెలింగ్ ఇవ్వాలని ఆదేశించారు. వైద్యాధికారులు, వైద్యులు, సిబ్బంది బాధ్యతగా వ్యవహరించాలని, భవిష్యత్తులో మాతాశిశు మరణాలు సంభవించకుండా జాగురూకతతో వ్యవహరించాలని, సేవలను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి పి. జగదీశ్వరరావు, డీఐవో లూసీ, డీసీహెచ్ఎస్ శంకర్ ప్రసాద్, డీఎంవో తులసి, ఎన్.టి.ఆర్. వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ అప్పారావు, కేజీహెచ్, వివిధ ప్రయివేటు ఆసుప్రతుల వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బంధీగా ఇంటర్ పరీక్షలు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

(మొదటి పేజీ నుంచి)

గాయత్రి కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి వసతులను, వైద్య, త్రాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటిండెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. కొన్నిచోట్ల తరగతి గదుల్లో వెలుగు తక్కువగా ఉండటంతో, వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సీటింగ్ విధానాన్ని మార్చాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలను తీసుకొని పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ కూర్మనాధరావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు కె.అప్పారావు పాల్గొన్నారు.

# సింగపూర్ తెలుగు సమాజం గోల్డెన్ జూబిలీ వేడుకలకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యుటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజుకు ఆహ్వానం

(మొదటి పేజీ నుంచి)

గౌరవ అయ్యన్నపాత్రుడు గారిని, డిప్యుటీ స్పీకర్ రఘు రామకృష్ణారాజు గారిని వ్యక్తిగతంగా కలిసి, వేడుకలకు సాధారంగా ఆహ్వానించారు. సింగపూర్‌లో స్థాపితమైన తెలుగు సమాజం, ప్రముఖ తెలుగు సంఘాలలో ఒకటైన ఈ సంస్థ తెలుగువారి సాంస్కృతిక, సాహిత్య, సామాజిక, విద్యా మరియు సేవా కార్యక్రమాలకు వేదికగా నిలుస్తోందని వారు తెలిపారు. దశాబ్దాలుగా ఈ సంస్థ తెలుగు రాష్ట్రాలతో బంధాన్ని పెంపొందిస్తూ, రెండు ప్రాంతాల మధ్య పెట్టుబడులు, మైగ్రేషన్ మార్పిడులను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. స్పీకర్ గౌరవ అయ్యన్నపాత్రుడు గారి హాజరు సమాజానికి గౌరవంగా ఉండటంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గొప్ప ప్రేరణగా నిలుస్తుందని బొమ్మరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

# ఎయూ ఉపకులపతిగా ఆచార్య రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

(మొదటి పేజీ నుంచి)

అనుసంధానం చేస్తాము. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుంటున్న విద్యార్థులకు ఉన్నత విద్యను చదువుకునే దిశగా నడిపించడానికి కృషి చేస్తాను.ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి పదవిగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకుంటున్నాను. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత తయారు కావాలని రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తున్నారని ఈ దిశగా పనిచేస్తామని చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో అభివృద్ధి సాధించడం, పూర్వవైభవాన్ని సంతరించుకోవడం తమ లక్ష్యమన్నారు. విద్యార్థుల కోసం కేంద్రీయ విశ్వవిద్యాలయాల తరహాలో లీడర్షిప్ అకాడమీ ఏర్పాటు చేయడం దిశగా పనిచేస్తామని అన్నారు.విశ్వవిద్యాలయాన్ని పరిశ్రమ పరిశ్రమలతో అనుసంధానం చేయడం, ఇండస్ట్రియల్ కాంక్లేవ్ లు నిర్వహించడం చేస్తామని అన్నారు.

# ఫార్మా పరిశ్రమలో విషవాయువు పీల్చి కార్మికుడికి ఆస్వస్థత

**పరవాడ మార్చి 1,మేజర్ న్యూస్:**

ఫార్మాసిటీలో గల ఆక్టోరియా పరిశ్రమలో ఎండిసిఐ ఏరియాలో క్లీన్ చేస్తుండగా విషవాయువు పీల్చి కార్మికుడు అస్వస్థతకు గురైన ఘటన శనివారం చోటుచేసుకుంది. పరిశ్రమలో శుక్రవారం రాత్రి నైట్ షిఫ్ట్ కి వచ్చిన కార్మికుడు అప్పలనాయుడు తన రోజువారి విధుల్లో భాగంగా ఎండిసీఐ లో క్లాత్ తో శుభ్రపరుస్తుండగా విషవాయువు పీల్చడంతో అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే పరిశ్రమలో ప్రతినిధులు విశాఖలో ఒక ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి మెరుగ్గానే ఉందని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి సీఐ మల్లికార్జున రావు దర్యాప్తు చేస్తున్నారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

## -మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల పిలుపు

**అనకాపల్లి ప్రతినిధి ,మార్చి 1, మేజర్ న్యూస్:**



ఈ నెల 14 న పిఠాపురం లో జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంను విజయవంతం చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భగా సభ నిర్వహణ పై కాకినాడ లో జరిగిన సన్నాహక సమావేశం లో తోటి ఎమ్మెల్యే లతో కలిసి ఆవిర్భావ దినోత్సవం వేడుకల పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా మాజీ మంత్రి ,శాసనసభ సభ్యులు కొణతాల మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మరో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని ఆయన పోరాటం వల్ల రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిందని ప్రధానమంత్రి మోడీ కూడా పవన్ కళ్యాణ్ ని తుఫాన్ అని ప్రశంసించారని గుర్తు చేశారు. ఊప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని 14న జరగబోయే పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**ఆరిలోవ, మార్చి 1, మేజర్ న్యూస్**

గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎస్ ఎస్ ఎన్ నగర్ లో నివాసముంటున్న గెడ్డం సావిత్రి (60) అనే మహిళ శనివారం సాయంత్రం తన చెల్లెలు రాధికతో కలిసి శ్రీ కృష్ణాపురం బి ఆర్ టి ఎస్ రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికులు వాహందారులు అందించిన సమాచారం మేరకు ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై. కృష్ణ తో పాటు ట్రాఫిక్ ఎస్సై సీమల శ్రీకాంత్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఢీకొన్న వాహనం ఆగకుండా వెళ్లిపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# నవతరానికి నాంది స్త్రీశక్తి...

## ,మానవత్వములోమేటి మహిళ

## మహిళా జర్నలిస్ట్ లకువిశిష్ట ప్రతిభా పురస్కారాలు



**డాబాగార్డెన్స్.. మార్చి 1**

నవతరానికి స్త్రీ శక్తి నాంది అని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంక బ్రత బాగ్చి సతీమణి శుభోశ్రీ బాగ్చీ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా "ప్రజాపిత బ్రహ్మకుమారీస్ "ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శనివారం (డాబా గార్డెన్) వి.జే.ఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మహిళా మీడియా ప్రతినిధుల సత్కార కార్యక్రమము లో శుభో శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశ్వ మనుగడలో "స్త్రీ"పాత్ర ఎంతో కీలకమైనదన్నారు. సాంకేతిక, ఆధ్యాత్మిక, కుటుంబ నడవడిక వంటి విజయాలు మహిళల ఉత్సాహంపై ఆధారపడి ఉంటాయన్నారు. మానవత్వం.. త్యాగనిరతిని చాటి చెప్పడంలో మేటి మహిళా మణి ఒకస్ఫూర్తిదాయకమని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న సి.ఐ.డి. ప్రాంతీయ ఉన్నతాదికారి ప్రేమ్ కాజల్ మాట్లాడుతూ నేడు అన్ని రంగాలలో మహిళలు మగవారితో పోటీపడుతూ సత్ఫలితాలను సాధిస్తున్నారని అన్నారు. మహిళా సామాజిక చైతన్యానికితోడ్పడే వార్తా కథనాలను విస్తృతంగా జర్నలిస్టులు అందించాలని సిఐడి అధికారి ప్రేమ్ కాజల్ పిలుపునిచ్చారు. ఆయా కథనాలు రాసి నప్పుడు జాగ్రత్తలు పాటించి సమాజా భివృద్ధి లో భాగస్వామ్యం కావాలి అన్నారు. సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ మహిళామూర్తుల సేవలు సమాజానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రతి ఏడాది మహిళా జర్నలిస్టుల ప్రతిభను ప్రోత్సహిస్తూ విశిష్ట ప్రతిభా పురస్కారాలు అందిస్తున్నట్లు శ్రీనుబాబు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వాహకురాలుబ్రహ్మకుమారి ఈశ్వరీయ మెడిటేషన్ ఇన్చార్జి బి కె రామేశ్వరి అక్కయ్య మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు సంతోషంగా ఉంటారో, అక్కడ ప్రగతి చాయలు కనిపిస్తాయన్నారు.ప్రణాళిక బద్ధంగా , అంకితభావం, త్యాగాలకు మహిళలే చక్కని చిరునామాలుగా అభివర్ణించబడుతున్నారని తెలిపారు .నాటి సీతా దేవి నుంచి నేటి సునీతా విలియమ్స్ వరకు మహిళలు అన్ని రంగాల్లోవారు కోరుకున్న రీతిలో పురోగతి సాధించారు అన్నారు.సీనియర్ జర్నలిస్ట్ జాతీయ కొరియోగ్రాఫర్ ఆర్. నాగరాజు పట్నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనగా, వారిలో 15 మంది మహిళ మీడియా జర్నలిస్టులకు, ఈనెల 8న జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విశిష్ట ప్రతిభా పురస్కారాలను నగర పోలీస్ కమిషనర్ సతీమణి శుభోశ్రీ చేతుల మీదుగా ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కళాకారిని చిన్ను చేసిన శాస్త్రీయ నృత్యం, డెబ్బీర్ హర్ష గీతాలు పలువురుని ఎంతగానో ఆకట్టుకున్నాయి..

# దళిత యువకుడి హత్యపై దళిత సేన ఆగ్రహం...



**విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్**

అనకాపల్లి జిల్లా పిఎల్ పురం గ్రామంలో దళిత యువకుడి హత్యపై దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దారుణ ఘటనను నిరసిస్తూ కంచరపాలెం దళిత సేన కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితులు అతడి కాళ్లు చేతులు కట్టి వ్యవసాయ బావిలో పడేయడం దారుణ ఘటన అన్నారు. ఎస్సీ కాలనీకి చెందిన వడ్లమూరి నాగేంద్ర ఇంటర్ వరకు చదివాడు. తండ్రి మరణించడంతో తల్లి మరియమ్మతో కలిసి ఉంటున్నాడని, స్థానిక రైతు మేడిశెట్టి సత్యనారాయణ వద్ద నాలుగేళ్లుగా పాలేరు పని చేస్తున్న బాధితుడు నాగేంద్ర తెల్లవారుజామున ఫోను రావడంతో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో పోలీసుల సహాయంతో విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. తన కుమారుడ్ని హత్య చేశారని తల్లి మరియమ్మ ఆరోపించారు. ఈ నేపథ్యంలో చేతులు కాళ్లు కట్టి బావిలో పడేసిన ఘటనపై తక్షణమే ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు స్పందించి నిందితులకు కఠిన శిక్ష విధించాలని దళిత సేన డిమాండ్ చేస్తుందన్నారు. అలాగే ఆ కుటుంబానికి న్యాయం చేయాలని గొల్లమాల అప్పారావు కోరారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు పుచ్చ కామేశ్వరరావు, సిటీ కన్వీనర్ గొల్లమాల మీనా సిటీ సెక్రటరీ పట్నాల ఝాన్సీ, ఉపాధ్యక్షుడు తాటిపూడి సీతారాం, నగర ప్రధాన కార్యదర్శి సిహెచ్ మల్లికార్జున రావు, రాంజీ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం ఫ్యాక్షనిస్టులు బడ్జెట్ ప్రవేశపెడితే...

## కూటమి ప్రభుత్వం మేధావులు బడ్జెట్ ప్రవేశపెట్టారు

## రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జి



**విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్ :**

కూటమి ప్రభుత్వం నిన్న పూర్తి స్థాయి బడ్జెట్ ప్రేవేశపెట్టింది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,
టీడీపీ ప్రభుత్వ హయాంలో మేధావులు బడ్జెట్ ప్రేవేశపెడితే
వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్షనిస్టులు బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ లో విశాఖ కు 12 నుంచి 14 వందల కోట్లు కేటాయించారన్నారు.
అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా 2025-26 బడ్జెట్ ను ప్రేవేశపెట్టారని చెప్పారు
2026వ సంవత్సరం చివరికి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అవుతుంది.జగన్ గత ఐదేళ్లలో అభివృద్ధి ప్రక్కనపెట్టి కేవలం బట్టన్ నొక్కడానికే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. డబల్ ఇంజన్ సర్కార్ తో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుంది. విశాఖ మెట్రో ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. బడ్జెట్ కేటాయింపులు పై మాజీ మంత్రి అమర్నాథ్ కు అవగాహన లేదు అని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

# సర్వే చేసి క్యాన్సర్ పరీక్షలు నిర్వహించాలి : డి ఎం హెచ్ ఓ





పార్వతీపురం రూరల్ మార్చి 1( మేజర్ న్యూస్):

వైద్య ఆరోగ్యశాఖ చేపట్టిన ఎన్సిడిసిడి 2.0 సర్వే పక్కాగా జరగాలని ,ముఖ్యంగా సర్వేలో ప్రతి ఒక్కరి వివరాలు, వారి యొక్క ఆరోగ్య పరిస్థితి పొందుపరిచి అనుమానితులకు క్యాన్సర్ పరీక్షల నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎస్ భాస్కరరావు ఆదేశించారు. మండలంలోని పెద్ద బండపల్లి పిహెచ్సి పరిధిలో జరుగుతున్న సర్వేను శనివారం అయినా ఆకస్మికంగా పరిశీలించారు. పీహెచ్సీ పరిధిలో గల ఎమ్మార్ నగరం, చిన బోండాపల్లి సబ్ సెంటర్ లను పరిశీలించి, గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుతున్న వైద్యంపై ఆరా తీశారు .ముఖ్యంగా ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న వైద్య ఆరోగ్య విధానాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ ప్రాంత ప్రజల యొక్క ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు సర్వే ద్వారా యాప్ లో పొందుపరచాలని సూచించారు. ప్రస్తుతం జరుగుతున్న హెచ్ డబ్ల్యు సి ఎన్ సి డి సి డి 2.0 సర్వేలు పక్కాగా నిర్వహించాలని ప్రతి ఒక్కరి వివరాలు యాప్ లో భద్రంగా ఉండాలని ఎవరికైనా క్యాన్సర్ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుల సూచన మేరకు వారికి పరీక్షలు నిర్వహించాలని నిర్ధారణ అయితే ఉన్నతాధికారులకు తెలియజేయాలని అన్నారు .ఫ్యామిలీ డాక్టర్ విధానం మరింత ప్రజలకు చేరువు కావాలని ఈ విషయంలో వైద్యులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది నిత్యం రోగులకు అందుబాటులో ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సూచించారు. ఈ సర్వేలో గుర్తించిన బిపి, షుగర్ వంటి వ్యాధిగ్రస్తులను ప్రతి నెల చంద్రన్న సంచార చికిత్స ద్వారా అవసరమైన మందులను పంపిణీ చేయాలని అన్నారు. వేసవికాలం సమీపిస్తుండడంతో ఉపాధి హామీ పనులకు వెళ్లే వేతన్దారులకు ఆరోగ్యం పై కూడా శ్రద్ధ తీసుకోవాలని ఎప్పటికప్పుడు ఏఎన్ఎంలు వేతన్దారులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు వడదెబ్బకు గురికాకుండా వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణ వేళలో తప్పనిసరిగా గ్లూకోస్ తో పాటు మంచినీరును అందుబాటులో ఉంచుకునేలా ప్రతి ఒక్కరిలో చైతన్యం కావాలని అన్నారు. ఈ పర్యటనలో పీహెచ్సీ వైద్యాధికారిని జి ధరణి, ఎం పి హెచ్ ఈవో వెంకట నాయుడు, సిహెచ్ఓ నందిని ,ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతిశీల మహిళా సంఘం విలీన సభ పోస్టర్ల ఆవిష్కరణ



పార్వతీపురం, మార్చి 1, మేజర్ న్యూస్ :

పార్వతీపురం వర్తక కళాసీ సంఘం ఆఫీసులో ప్రగతిశీల మహిళా సంఘం విలీన సభ పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విడిపోయి వేరువేరుగా పనిచేస్తున్న రెండు ప్రగతిశీల మహిళా సంఘాలు ఒక సంఘంగా ఏర్పడాలని భావించి విలీనం సభ ఒంగోలులో ఈనెల 8న జరపాలని నిర్ణయించడం జరిగింది.ఈ విలీన సభకు పార్వతీపురం మన్యం జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలి రావాలని పిలుపునిస్తూ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.రమణి,జిల్లా కమిటీ సభ్యులు చెంబుదు జయలక్ష్మి,జన్ని సబితా తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆశీస్సులు

### -నియోజకవర్గం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర

పార్వతీపురం, మార్చి 1, మేజర్ న్యూస్ :



పార్వతీపురం నియోజకవర్గంలో బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తన ఆశీస్సులు తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పబ్లిక్ పరీక్షలు రాయాలని సూచించారు. ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించి ఇటు కళాశాలకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన కోరారు. ఫలితాల సాధనలో మన పార్వతీపురం నియోజకవర్గం ఇంటర్ విద్యార్థులు రాష్ట్రంలోనే ముందంజలో నిలవాలని ఆయన కోరారు. విజయవాడ నుంచి చరవాణి ద్వారా ఆయన ఇంటర్ విద్యార్థులకు పై సూచనలు చేశారు. మన నియోజకవర్గ ఇంటర్ విద్యార్థులను రాష్ట్రంలోనే ముందంజలో నిలిచేందుకు కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

### -మన్యం జిల్లా వైసిపి ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల విభాగం అధ్యక్షులు ఎద్దు లిల్లీ పుష్పనాధం

పాలకొండ, మేజర్ న్యూస్

న 2024 సాధారణ ఎన్నికల్లో కూటమి నాయకులు అధికారంలోకి రావడానికి ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చారని. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని వైసిపి ప్రభుత్వ ఉద్యోగుల, పెన్షనర్ల విభాగం మన్యం జిల్లా అధ్యక్షుడు ఎద్దు లిల్లీ పుష్పనాధం ఆరోపించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున పెన్షన్లు, జీతాలు ఇస్తారని ప్రగల్భాలు కానీ ఇప్పటివరకు ఆ హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. ఉద్యోగులకు పిఆర్సి వేసి, మధ్యంతర భృతి ప్రకటిస్తామని చెప్పారని, ఆ హామీ కూడా బుట్ట దాఖలు చేశారన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ గానీ, కమ్యూటేషన్ అమౌంట్ గానీ, ఏపీజీఎల్ఐ బాండ్లు మొత్తం గాని, జిపిఎఫ్ అమౌంట్ గాని ఏవి కూడా ఇవ్వకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. హెల్త్ కార్డుల కోసం ప్రతినెల రూ.225, రూ.300లు కడుతున్నప్పటికీ కార్డు వినియోగించుటకు అవకాశం లేకపోవడంతో ఉద్యోగులందరూ చాలా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే తిరుగుబాటుకు ఎక్కువ సమయం పట్టదని, భవిష్యత్ పోరాటాలకు వెనుకాడమని హెచ్చరించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల పట్ల తన నిరంకుశ విధానం విడనాడి ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలని ఆయన రిటైర్డ్ ఉద్యోగుల తరపున ఆయన డిమాండ్ చేశారు.

# అభివృద్ధి, సంక్షేమంతో పాటు రాష్ట్ర ఆర్థిక స్థితిని చక్కదిద్దే బడ్జెట్

### -జనసేన నాయకులు చందక అనీల్



పార్వతీపురం, మార్చి 1, మేజర్ న్యూస్ :

అభివృద్ధి , సంక్షేమం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో కేటాయింపులు జరిగాయని జనసేన నాయకులు చందక అనీల్ అన్నారు. అమరావతి నిర్మాణం కోసం రూ.6000 కోట్లు, రహదారుల నిర్మాణానికి రూ.4,220 కోట్లు , వైద్య ,విద్యా శాఖలకు రూ.23,260 కోట్లు, ఎన్టీఆర్ భరోసాకు రూ.27,518 కోట్లు, మత్స్యకారులకు భరోసా కింద రూ.450 కోట్లు కేటాయింపు జరగడం హర్షణీయం అన్నారు. సూపర్ సిక్స్ హామీల అమలుకు బడ్జెట్లో తగిన కేటాయింపులు జరపడం, “తల్లికి వందనం” పథకాన్ని ఈ ఏడాది మే నుంచి అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను, అన్నదాతలకు భరోసానిచ్చేలా, ఏడాదికి రూ.20 వేలు ప్రతి రైతుకు సాయం అందేలా “అన్నదాత సుఖీభవ” పథకానికి ప్రణాళికలు సిద్ధం చేయడం, సాగు నీటి రంగానికి రూ.18,019 కోట్లు కేటాయింపులు అన్ని వర్గాలకు ఆమోదయోగ్యంగా బడ్జెట్ ఉందని అభివర్ణించారు. అభివృద్ధికి అమడ దూరంలో ఉన్న పల్లెలు అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా గ్రామీణాభివృద్ధికి రూ.18,890 కోట్ల భారీ కేటాయింపుల ద్వారా రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందనుందని చందక అనీల్ అభిప్రాయపడ్డారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రాష్ట్ర ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

## బడ్జెట్లో వర్కింగ్ జర్నలిస్టులకు ఒరిగేదేమీ లేదు.

### -ఏజెన్సీ ప్రెస్ క్లబ్ ఆవేదన.

గుమ్మలక్ష్మీపురం, మార్చి 1, (మేజర్ న్యూస్).

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వర్కింగ్ జర్నలిస్టులకు వరిగేదేమీ లేదని ఏజెన్సీ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పైడా కొండలరావు, అధ్యక్షులు సరిపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి బేత కుమారస్వామిలు ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్ని విధాలుగా మేలు చేస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన కూటమి పార్టీల నాయకులు బడ్జెట్ లో జర్నలిస్టులకు ఇల్లా పట్టాలు, తదితర ప్రయోజనాలను సమకూర్చలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి జర్నలిస్టులకు ఆర్థికంగా ఉపయోగపడే మేలు జరిగే పథకాన్ని ప్రవేశపెట్టాలని వీరు విజ్ఞప్తి చేశారు.రిటైర్డ్ జర్నలిస్టులకు కనీసం 10 వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేసే జర్నలిస్టుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

# ప్రారంభం లేదు ...?పని లేదు...

### -ఉపాధి కోసం గిరిజనుల ఎదురుచూపు

### -శిక్షణ ఇస్తాం : వెలుగు ఏపిఎం





పార్వతీపురం రూరల్ మార్చి 1 ( మేజర్ న్యూస్):

మండలంలోని డోకి శీల గ్రామంలో నిర్మించిన గాంధీజీ వన్ ధన వికాస్ కేంద్రం ప్రారంభానికి నోచుకోలేదు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన భవనము నిర్మించినప్పటికీ నేటికీ గిరిజనులకు అందుబాటులోకి రాలేదు. దీంతో ఉపాధి అవకాశాలు లేక గిరిజనులు ఎదురుచూస్తున్నారు. వాస్తవానికి గోచక్క , డోకి శీల ప్రాంతాల్లో అత్యధికంగా గదభ తెగకు చెందిన గిరిజనులు ఉన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆలోచనతో అనేక వి డి వి కే సంఘాలు ఏర్పడ్డాయి. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న విడివికెలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ ఉపాధి చూపించాలన్న సంకల్పంతో డోకి శీల గ్రామంలో లక్షల రూపాయలు వెచ్చించి గాంధీజీ వన్ ధన వికాస్ కేంద్రం కేంద్రాన్ని నిర్మించారు. ఈ నిర్మాణ పనులు పూర్తయి నెలలు గడుస్తున్న ఇది నేటికీ అందుబాటులోకి రాలేదు. ప్రధానంగా ఈ కేంద్రం ప్రారంభమైతే అనేకమంది గదభ తెగకు చెందిన మహిళలకు ఎంతో ఉపాధి లభిస్తుంది ముఖ్యంగా ఆయా ప్రాంతాల్లో గతంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పర్యటించినప్పుడు మహిళలకు ఎంతో భరోసా కల్పించారు .ముఖ్యంగా గిరిజన ఉత్పత్తులను సేకరించి వాటిని విక్రయించుకొని ఆర్థిక స్థిరత్వం పొందాలన్నా ఉద్దేశంతో నిర్మించిన ఈ కేంద్రం ఎందుకు ప్రారంభానికి నోచుకోలేదు అర్థం కావడం లేదు. వాస్తవానికి ఇక్కడ జీడి ప్రాసెసింగ్ యూనిట్ స్థాపించేందుకు అన్ని అవకాశాలు ఉన్నాయి.అంతేకాకుండా పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా గిరిజనులు జీడి పంటను సాగు చేస్తుంటారు. అలాగే అటవీ ఉత్పత్తులైన కొండచిపుర్లు ,చింతపండు ,చిరుధాన్యాలు తదితర వంటివి కూడా అత్యధికంగా ఈ ప్రాంతంలో లభి స్తుంది. ఈ ఉద్దేశంతోనే ఇటీవల గో చెక్క, డోకిసెల, బుదురువాడ ,పెదమరికి ప్రాంతాలకు చెందిన గదభ కులానికి చెందిన పదిమంది వీడివికే సభ్యులను పలాస జీడి ప్రాసెసింగ్ యూనిట్ సందర్శన కూడా తీసుకువెళ్లారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు క్షేత్రస్థాయిలో ఈ నెల నాలుగో తేదీ నుంచి కొమరడ, పార్వతీపురం మండలానికి చెందిన సభ్యులకు స్థానిక మండల సమైక్య ంలో శిక్షణ ఇస్తారని వెలుగు ఏపిఎం బలగ సన్నిబాబు తెలిపారు. ప్రధానంగా జీడి పిక్కలను ఏ విధంగా కొనుగోలు చేయాలి వాటి యొక్క గ్రేడింగ్ను ఎలా పరిశీలించాలి సీజన్లో నాణ్యత ప్రమాణాలు ఏ విధంగా పరిశీలించాలి వాటి నిల్వ ఎలా ఉండాలి తదితర అంశంపై కమిటీ సభ్యులు ఈ సెక్షన్లో అవగాహన కల్పిస్తారని వివరించారు. రెండు మండలాల్లో గల 6 వి డి వి కే సభ్యులకు శిక్షణ ఉంటుందని అన్నారు. డోకి సేల లో నిర్మించిన భవనం యొక్క పూర్తి వివరాలు తమ దృష్టికి రాలేదని, ఉన్నతాధికారులు ఆదేశాలిస్తే జీడి ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభానికి శాఖా పరంగా సిద్ధంగా ఉన్నామని అన్నారు.

# మొదలైన ఇంటర్ పరీక్షలు..

సీతానగరం మార్చ్ 1 మేజర్ న్యూస్:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. మండలంలో గవర్నమెంట్ జూనియర్ కళాశాల తో పాటు జోగంపేట ప్రతిభ పాఠశాల లో ఇంటర్ పరీక్ష కేంద్రాలను కేటాయించిన బోర్డు అధికారులు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ బందోబస్తు, ఏర్పాటు చేశారు పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన ఎస్సై ఎం రాజేష్. ఉదయం 7 గంటల నుండి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది. జోగంపేట ప్రతిభ పాఠశాల పరీక్ష కేంద్రంలో 156 మందికి 154 మంది హాజరైనట్లు అలాగే సీతానగరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 273 మంది విద్యార్థులకు 253 మంది హాజరైనట్లు ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

# విద్యార్థులకు ఆయుధాలపై అవగాహన: రూరల్ ఎస్సై





పార్వతిపురం రూరల్ మార్చి 1 (మేజర్ న్యూస్):

పోలీస్ శాఖ ఉన్నతాధికారుల సూచనల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు ఆయుధాల యొక్క ఉపయోగం వాటి యొక్క పనితీరు, వాడకంపై అవగాహన కల్పించినట్లు రూరల్ ఎస్సై సంతోషి తెలిపారు. ఇందులో భాగంగా శనివారం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆయుధ ప్రదర్శన నిర్వహించారు. వీటిని సందర్శించేందుకు వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు వాటి యొక్క ఉపయోగము తో పాటు ఆయుధాలను ఏ విధంగా వాడకము వాటి యొక్క భద్రత పై అవగాహన కల్పించారు. పోలీస్ శాఖ ఉపయోగిస్తున్న పలు రకాల గన్ యొక్క పనితీరును ఈ సందర్భంగా ఎస్సై సంతోషి విద్యార్థులకు వివరించారు. ఇందులో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించి కౌమారదశ బాలికలకు వైద్య పరీక్షలు చేశారు. విద్యార్థినిలు వారి యొక్క శరీర మార్పులను దృష్టిలో ఉంచుకొని పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకోవాలని ముఖ్యంగా రక్తహీనత లేకుండా చూడాలని అన్నారు. పరీక్షల వేల మానసిక ఒత్తిడికి లోను కావద్దని ధైర్యంగా పరీక్షలను ఎదుర్కోవాలని సూచించారు. ఆయుధ ప్రదర్శనలో హెచ్సీ తో పాటు సిబ్బంది ఉన్నారు.

## నగరపంచాయితి పరిధి లో బొనేం వీధి లో 9 వ విడత సామూహిక గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక అధికారి డా. శివ్వాల మన్మధరావు ప్రారంబించారు.

పాలకొండ,మేజర్ న్యూస్

నగరపంచాయితి పరిధి లో బొనేం వీధి లో 9 వ విడత సామూహిక గాలికుంటూ నివారణ టీకాల కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక అధికారి డా. శివ్వాల మన్మధరావు ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలికుంటూ వ్యాధి పశువులలో ప్రమాదకరమయిన అంటూ వ్యాధి. ఈ వ్యాధి సోకిన పశువులలో తీవ్రమయిన జ్వరం నోటి యందు మరియు కాలి గిట్టలలో పుండ్లు ఏర్పడి పాల ఉత్పత్తి పూర్తిగా తగ్గుతుంది. దీని నివారణలో భాగంగా ఈ నెల 01.03 .2025 నుండి 30.03 .2025 వరకు జిల్లాలో వున్నా ఆవులు, గేదలు మరియు ఎడ్లకు గాలి కుంటూ వాది నివారణ టీకాలు చేయబడునని ఈ అవకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూసించరు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధి లో 98 పశువులకు టీకాలు చేయడమయినది. ఈ కార్యక్రమం లో స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. ప్రభా మాణిక్య రావు, మండల పశువైద్య అధికారి బి. సిద్ధార్థ మరియు సిబ్బంది రోజా ,నాయుడు మరియు వెంకటరమణ పాల్గొని యున్నారు .

## అన్నీ వర్గాల అభివృద్ధి ని ప్రతిబింభించే బడ్జెట్

పాలకొండ, మేజర్ న్యూస్



రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించేలా రాష్ట్ర బడ్జెట్ ఉందని పాలకొండ టీడీపి ఇంచార్జ్ పడాల. భూదేవి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన బడ్జెట్పై పడాల భూదేవి గారు మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని నవ్యంధ్ర గా చేయాలనీ దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్లోని పథకాలను అమలు చేసే విధంగా ముందు చూపుతో ఈ బడ్జెట్ను రూపొందించారని అభివర్ణించారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు హామీల అమలుకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు బడ్జెట్ లో అధికంగా కేటాయింపులు చేసి రైతుల ప్రభుత్వమని నిరూపించారు. అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలకు బడ్జెట్ కేటాయింపులు కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎస్సీల సంక్షేమానికి రూ.20,281 కోట్లు ఎస్టీల సంక్షేమానికి రూ.8,159 కోట్లు బీసీల సంక్షేమానికి రూ.47,456 కోట్లు తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు (2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలు) కేటాయించి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి బాటలు వేశారని పడాల భూదేవి హర్షం వ్యక్తం చేశారు..

## ఈనెల 4 నుండి బొడ్డిడి శ్రీశ్రీశ్రీ పంచవర్నేశ్వర స్వామి పంచమిరాత్రుల మహోత్సవాలు.

### -డుమ్మంగి సర్పంచ్ క్రాంతి కుమార్.

గుమ్మలక్ష్మీపురం, మార్చి1, (మేజర్ న్యూస్).

గుమ్మలక్ష్మీపురం మండలం, దుమ్మంగి పంచాయతీ, బొడ్డిడి గ్రామంలో వెలసి ఉన్న శ్రీశ్రీశ్రీ పంచవర్నేశ్వర స్వామి పంచమి రాత్రుల మహోత్సవాలను జయప్రదం చేయాలని ధుమ్మంగి సర్పంచ్ పాలక క్రాంతి కుమార్ విజ్ఞప్తి చేశారు. ఐదు రోజులపాటు నిర్వహించనున్న ఈ యాత్ర మహోత్సవాలను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు రోజులపాటు జరగనున్న జాతర మహోత్సవాల్లో ప్రతిరోజు రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పూజ మహోత్సవాలను నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ మేరకు ఈనెల 4 నుండి 8వ తేదీ వరకు ఐదు రోజులు పాటు నిర్వహించనున్న జాతర మహోత్సవాల్లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఉత్తరాంధ్ర స్థాయి పాడి పశువుల పోటీలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

### -పశుసంవర్ధక శాఖ సంచాలకులు నరసింహులు

రావికమతం మార్చి 1 మేజర్ న్యూస్:



ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మార్చి 14న నిర్వహించనున్నరని పాడేరు డివిజన్ పశుసంవర్ధక శాఖ సంచాలకుడు సిహెచ్ నరసింహులు పిలుపునిచ్చారు. వ ం డ ు ల ం ల ో గ ొ ం వ , త ో ట క ూ ర ప ా ల ె ం గ్రామాల్లో ఆయన పర్యటించారు.. ఈ పర్యటనలో భాగంగ అధిక పాలు దిగుబడి నిచ్చే పశు వులను గుర్తించి పాల పోటీల్లో పాల్గొనాలని తెలిపారు. విజయనగరం జిల్లాలో తోట పాలెం గ్రామంలో ఈ పోటీలు నిర్వహించనున్నారని రోజుకి 20 లీటర్ల పాలు ఇచ్చే హెచ్ ఎఫ్ ఆవులు, రోజుకు 16 లీటర్లు ఇచ్చే జెర్సీ ఆవు రోజుకు రెండు లీటర్లు ఇచ్చే ఒంగోలు రోజుకి రోజుకి 8 లీటర్లు ఇచ్చే ముర్రా గేదెలు ఈ పోటీలకు తీసుకురావచ్చునారు. ఈ కార్యక్రమం లో రావికమతం ఏరియా పశువైద్య సహాయ సంచాలకురాలు డాక్టర్ టి పుష్ప గారు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలి.

## -పార్వతీపురం ఐటిడిఏ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ.







**గుమ్మలక్ష్మీపురం, మార్చి1 (మేజర్ న్యూస్).**

ఆసుపత్రులకు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రోజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ తెలిపారు. కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రం(సిహెచ్సీ)ను శనివారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని పలు వార్డులు, లేబర్ రూమ్, మందుల నిల్వ గది తదితర వాటిని సందర్శించారు. ఐసిటిసి ను తనిఖీ చేసి రికార్డుల్లో నమోదు వివరాలను పరిశీలించారు. వైద్య పరికరాల పనితీరు తెలుసుకొని ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వివిధ వైద్య పరీక్షలు వాటి నివేదికలు తెలియ జేయుటకు పట్టే సమయం, వ్యాధి నిర్ధారణ పరీక్షల కిట్లు లభ్యత తదితర వివరాలపై సిబ్బందిని ఆరా తీశారు. వార్డులో రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై అడిగి తెలుసు కున్నారు. రక్త నిల్వలు విభాగాన్ని పరిశీలించి వాటి సేకరణ,వినియోగంపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. శోభారాణిని అడిగి తెలుసుకున్నారు. స్టెమి ప్రోగ్రాం పరిధిలో హార్ట్ స్ట్రోక్ కు గురైన వారికి అత్యవసర సమయంలో ఇచ్చే ఇంజక్షన్స్ లభ్యత పరిశీలించి, ఇప్పటివరకు సిహెచ్సీలో వినియోగించిన మరియు వాటి ఫలిత ప్రభావంపై తెలుసుకొని రికార్డుల్లో పరిశీలించారు. అలాగే ఆసుపత్రిలో వున్న ఎస్ఎన్ సియు విభాగాన్ని తనిఖీ చేసి ప్రతీ నెలా ఎంతమంది నవజాత శిశువులను వివిధ ఆరోగ్య సమస్యలతో అడ్మిట్ చేస్తున్నారని, చికిత్సా వివరాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూర్తి నిర్మాణ దశలో ఉన్న కొత్త సిహెచ్సీని సందర్శించి పనుల పురోగతిపై తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాదలింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సీ) ను సందర్శించి సిబ్బంది పనితీరుపై పరిశీలించి రోగులకు అందిస్తున్న ఆరోగ్య సేవల వివరాలపై ఆరా తీశారు. లేబర్ రూమ్ పరిశీలించి, పిహెచ్సీ ప్రసవాలు మెరుగుపరచాలని ఆదేశించారు. చుట్టుప్రక్కల మారుమూల గ్రామీణులకు పిహెచ్సీ లో మెరుగైన వైద్యం అందేలా చూడాలని అన్నారు. మందులు,వ్యాక్సిన్ నిల్వలు, రక్త పరీక్షల విభాగాలను తనిఖీ చేశారు. ఆసుపత్రి సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉండాలన్నారు. ఈయన వెంట వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డా. టి.జగన్మోహన రావు,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శోభారాణి,సిహెచ్సీ వైద్యులు, పిహెచ్సీ వైద్యాధికారి డా.తనూజారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## -మన్యం జిల్లా ఎస్పీ ఎస్ వి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కార్యక్రమం -ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడి... -వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వ హించిన డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ -పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలి







**గరుగుబిల్లి, మార్చి1,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో శనివారం పార్వతీపురం మన్యం జిల్లా పోలీసు సూపరి%శీ%టెండెంట్ ఎస్ వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఓపె న్ హౌస్ కార్యక్రమమును నిర్వ హించారు. ఈసందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయుధాల యొక్క ఉపయోగం, పనితీరు,వాడకంపై అవగాహన కల్పించినట్లు ఎస్ ఐ పి రమేష్ నాయుడు వెల్లడించారు. అదే విధంగా ప్రస్తుతం జరుగుతున్న సైబ ర్ నేరాలపై విద్యార్థులకు అవగా హన కల్పించడం జరిగిందని తెలి పారు. ఈకార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ లో ప్రత్యేక వైద్య శిబిరమును నిర్వహించారు. స్థానిక ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ సంతోష్ కుమార్ తని ఖీలు నిర్వహించి తగు సూచనలు సలహాలను అంద జేశారు. ముఖ్యం గా విద్యార్థినులు రక్తహీనత లేకుండా పౌష్టి కాహారం తీసుకోవాలని పేర్కొ న్నారు. పరీక్షల సమయంలో మాన సిక ఒత్తిడికి గురి కాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈకార్యక్రమంలో స్థానిక పోలీసు స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎన్ ఈశ్వర రావు, జి రాము, తదితరులు పాల్గొ న్నారు.

# ఎరువుల దుకాణాలలో తనిఖీలు





**సీతానగరం మార్చ్ 1 మేజర్ న్యూస్**

మండలం లో గల ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు, . బి.మధు ( సాలూరు) తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మాట్లాడుతూ ఎరువుల దుకాణంలో రైతులకు కచ్చితంగా రసీదులు ఇవ్వాలి అని, రసీదు పుస్తకాలు ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలి అని, అలాగే ఎరువుల ధరలు లభ్యత పట్టి ప్రదర్శించాలి అని, ఎరువులు అమ్మిన రైతుల వివరాలు ఎప్పటికీ అప్పుడు నమోదు చేసుకోవాలి అని తెలియచేయడం జరిగింది. ముఖ్యంగా ఎరువుల స్టాక్ దస్త్రాలను పరిశీలించి, స్టాక్ రికార్డు అనేది కచ్చితంగా నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఆదే విధంగా ఎరువుల గౌడౌన్ తనిఖీ చేశారు, ఈ తనిఖీ లో స్టాక్ పుస్తకంలో ఉన్న బస్తాలు సమానంగా ఉన్నాయో లేదో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

## -మండల తహసిల్దార్ పి బాల వెల్లడి -అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా భారీ ర్యాలీ -ఐసిడిఎస్ ,వెలుగు,ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం.. -ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి, వెలుగు ఏపిఎం అప్పలనాయుడు..







**గరుగుబిల్లి, మార్చి1, మేజర్ న్యూస్:**

మహిళలు అన్ని రంగాల్లో ముందు వుండాలని మండల తహసిల్దార్ పి బాల అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా శనివారం మండల కేంద్రంలో ఐసి డిఎస్ మరియు మండల వెలుగు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం తోపాటు మానవహారం కార్యక్రమం ను నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుంచి మండల కేంద్రంలోని ఆయా వీధు లలో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ పి బాల మాట్లాడుతూ మహిళలు ఆర్థిక,సామాజిక, రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు. ఈకార్యక్రమం లో కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూప ర్వైజర్ రౌతు లక్ష్మి, మండల వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు, సిసిలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వి లక్ష్మణ రావు, అంగన్వాడి వర్కర్లు, పాల్గొ న్నారు.

# ఉన్నత విద్యకు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ

## -ఆర్థోపెడిక్ ఉన్నత విద్యకు ఎంపికైన డాక్టర్ సాగర్ వర్మ -ఉన్నత విద్యకు వెళ్లనున్న డాక్టర్ స్థానంలో రానున్న కొత్త వైద్యాధికారి-ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించిన డాక్టర్ సాగర్ వర్మ



**గరుగుబిల్లి, మార్చి1,మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరో గ్య కేంద్రంలో వైద్యాధికారిగా పని చేస్తున్న డాక్టర్ కె కె సాగర్ వర్మ ఇటీవల నిర్వహించిన కౌన్సిలింగ్ లో ఆర్థోపెడిక్ ఉన్నత విద్య కోర్సుకు ఎంపికయ్యారు. ఈనేపథ్యంలో ఒంగోలులోని మెడికల్ కళాశాలకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు డాక్టర్ సాగర్ వర్మ వెళుతుండడంతో సోమవారం డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్ కు బాధ్యతలను అప్పగిం చనున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహించిన డాక్టర్ సాగర్ వర్మ ప్రజలకు మెరుగైన వైద్య సేవల%శీ%దించారు. వైద్యాధికారి డాక్టర్ సాగర్ వర్మ ఉన్నత విద్యకు వెళుతున్న నేపథ్యంలో ఈయన స్థానంలో కొత్త వైద్యాధికారి రాను న్నారు.

# మండల స్థాయి సైన్స్ దినోత్సవ సంబరాలు .



**సీతానగరం మార్చ్ 1 మేజర్ న్యూస్ :::**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సైన్స్ దినోత్సవ సంబరాలను శనివారం నిర్వహించారు ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు జి సూర్యదేవడు. ఎం వెంకటరమణ మాట్లాడుతూ సైన్స్ మరియు వికాస్ అనే అంశంపై సెమ సిమిలర్ పోటీలలో విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారన్నారు విద్యార్థులు వివిధ సైన్స్ క్విజ్ పోటీలు పాల్గొనడంతో వాళ్ల జ్ఞానాన్ని పెంపొందించుకో ఇది ఉపయోగపడతాయన్నారు ఈ పోటీలలో చిత్రలేఖన పోటీలలో బూర్జ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సెమినార్ పోటీలలో కేజీబీవీ జోగింపేట పాఠశాల 8వ తరగతి నుండి కే జాహ్నవి 9వ తరగతి నుండి సిహెచ్ హర్షిత వల్లి కైవసం చేసుకోగా చిత్రలేఖనం నుండి మరిపి వలస ప్రాథమిక పాఠశాల నుండి పి అంజలి ఐదో తరగతి మరియు ఎంపీపీ ఎస్ సీతానగరం నుండి ఎం సాత్విక్ శర్మ నాలుగవ తరగతి మరియు జడ్పీహెచ్ఎస్ మెరుపువలస నుండి మూడో తరగతి విద్యార్థిని జి శ్రావణి అర్హత పొంది జిల్లా స్థాయి సైన్స్ వేడుకలకు ఎంపికయ్యారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి ప్రసన్నలక్ష్మి వాలేటి తావీటి నాయుడు తో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మొదలైన క్యాష్ పోగ్రామ్....



**సీతానగరం మార్చి 1 మేజర్ న్యూస్....**

గ్రామాలలో నీటి ఎద్దడి నివారణ కొరకు క్రాస్ ప్రోగ్రాం ఎంతగానో ఉపయోగపడుతుందని మండల అభివృద్ధి అధికారి పి త్రివిక్రమారావు అన్నారు. ఈ మేరకు మండల అభివృద్ధి కార్యాలయం వద్ద క్లాస్ ప్రోగ్రాం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 36 పంచాయతీల లో ఉన్న మరమ్మతులకు గురైన బోర్లను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేసే అందుబాటులోకి గ్రామస్తులకు తేవడం జరుగుతుందనీ. గ్రామాల్లో మరమ్మతు లైన బోర్లను ఇప్పటికే గుర్తించడం జరిగిందని అయితే పొరపాటున ఏవైనా గుర్తించిన ఎడల అటువంటి వాటిని తన దృష్టికి సంబంధిత అధికారుల దృష్టికి తేవాలని ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు సంబంధించిన గ్రామస్తులను కోరారు.మండలం లో వచ్చే మే నెల వరకు ఈ క్రాష్ ప్రోగ్రాం జరుగుతుందిని ఆమె తెలిపారు . ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కార్యాలయం ఏవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్. ఆర్డబ్ల్యూఎస్. ఏ.ఈ పవన్ కుమార్ .ఆర్డబ్ల్యూఎస్ క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

## -మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్ సురేష్ కుమార్ వెల్లడి -జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద పశువులకు టీకాలు -గ్రామాల వారీగా పశు వైద్య శిబిరాలు నిర్వహణ...డాక్టర్ సురేష్ కుమార్




**గరుగుబిల్లి,మార్చి1, మేజర్ న్యూస్:**

జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద పశువులకు గాలికుంటు వ్యాధికి సంబంధించిన టీకాలను వేయడం జరుగుతోందని మండల పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ సురేష్ కుమార్ అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం కింద మండల పరిధిలోని రావివలస గ్రామంలో శనివారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో పశువులకు టీకాలను వేశారు. ఈసందర్భముగా డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గాలి కుంటు వ్యాధి నివారణకు సంబంధించి ఉచిత పశు వైద్య శిబి రాలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. రైతులు పశు వైద్య శిబిరాల ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది మంత్రబుడ్డి శ్రీరాములు నాయుడు, తదితరులు పాల్గొన్నా రు.

### నేడు శ్రీగట్టాలమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవం

## -ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పలు పూజ కార్యక్రమాలు -గ్రామస్తుల సహకారంతో గ్రామ దేవత ఆలయ నిర్మాణం -గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)



గరుగుబిల్లి, మార్చి1, మేజర్ న్యూస్:

మండల పరిధిలోని రావుపల్లి గ్రామం లో శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామదేవత ఆలయ పునః ప్రతిష్ట మహోత్సవము ఆదివారం ఘనంగా నిర్వహించేం దుకు గ్రామస్తులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఘట్టాలమ్మ తల్లి గ్రామ దేవత ఆలయమును గ్రామస్తుల సహకారంతో నిర్మాణం చేపట్టారు. ఈమేరకు నిర్మాణం పనులు పూర్తి కావడంతో ఆదివారము శ్రీగట్టాలమ్మ తల్లి గ్రామదేవత ఆలయ పున: ప్రతిష్ట మహోత్సవమును నిర్వహిం చడం జరుగుతుందని గ్రామ పంచా యతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు (మహేష్) తెలిపారు.అదే విధంగా మధ్యాహ్నం శ్రీగట్టాలమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరుగు తుందన్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీక రించాలని సర్పంచ్ మహేష్ కోరారు.

# పారదర్శకంగా పింఛన్ల పంపిణీ ఎంపీడీవో ఎస్ రామకృష్ణ

బాడంగి. మార్చి1. మేజర్ న్యూస్:



ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లను మండలంలోని 25 గ్రామ పంచాయతీ లలో ప్రశాంతంగా సకాలంలో పారదర్శకంగా పింఛన్ పంపిణీ చేయటం జరిగిందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 8329 పెన్షన్లు కు గాను మధ్యాహ్నం వరకు 7897 మంది కి పంపిణీ చేయటం జరిగిందని 94.8% పంపిణీ జరిగిందని ఆయన తెలిపారు అన్ని చోట్ల పెన్షన్ పంపిణీ నీ అధికారులు పరిశీలించటం జరిగింది అని ఆయన అన్నారు ఎంపీడీవో రామకృష్ణ క్షేత్ర స్థాయిలో భీమవరం, ముగడ గ్రామాల్లోపరిశీలించి ఆయన చేతులు మీదుగా కూడా ఇంటింటికి వెళ్లిపింఛన్ లబ్ధిదారులు కు పంపిణీ చేసారు

# మండలం లో చెత్త సేకరణ స్పెషల్ డ్రైవ్.!

## -ఎంపీడీఓ ఆదేశాలు తో ఈఓపిఆర్డి విశ్వనాథం నేతృత్వం లో.!

మెరకముడిదాం ఫిబ్రవరి 1 మేజర్ న్యూస్.



మండల పరిషత్ అభివృద్ధి అధికారి గొర్లె. భాస్కరరావు ఆదేశాల మేరకు మండల పంచాయితీ విస్తరణ అధికారి విశ్వనాథం సారథ్యం లో మండలం లోని 29 గ్రామ పంచాయితీ లలో చెత్త సేకరణ స్పెషల్ డ్రైవ్ ను శనివారం నిర్వహించారు.తెల్ల వారి జామున 6 గంటలకే ప్రతీ ఇంటికీ వెళ్లి సిబ్బంది తో చెత్త సేకరణ చేసి స్వచ్చ ఆంధ్ర, స్వచ్చ దివస్ దిశగా అడుగులు వేసారు. ఈ చెత్త సేకరణ ద్వారా పరి శుభ్రత, పారి శుధ్యం పై అవేర్ నెస్ కల్పించారు. ఈ కార్యక్రమం పై పెద్ద ఎత్తున స్పందన వచ్చింది.

# పశువులకు గాలి కుంటు వ్యాధికి టీకాలు .!

## -మార్చి 1 నుండి మార్చి 31 వరకు .! - సకల రోగ నివారణ కు టీకా ఒక్కటే మార్గం: డాక్టర్ హైమావతి .!

మెరకముడిదాం మార్చి 1 మేజర్ న్యూస్.



గాలికుంటు వ్యాధితో పాటు పశువుల్లో వచ్చే సకల వ్యాదుల నివారణకు టీకా ఒక్కటే మార్గమని మెరకముడిదాం పశు వైద్యాధికారిణి డాక్టర్ హైమావతి అన్నారు. జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం మరియు బ్రుసెల్లోసిస్ వ్యాధి టీకాల కార్యక్రమం మార్చి 1 న ఆమె గర్భాం లో ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 31 వరకు జరుగుతుందని తెలిపారు. గర్భాం శనివారం ప్రారంభించిన ఈ కార్యక్రమంలో గర్భాం గ్రామంలో 594 పశువులకు గాలి కుంటువ్యాధి టీకాలు మరియు 20 ఆడ దూడలకు బ్రుసెల్లోసిస్ టీకాలు వేయడం జరిగిందని మండల పశువైద్యాధికారిణి డాక్టర్ సిహెచ్.హైమావతి తెలియజేశారు. ఈ వ్యాధి వలన పాడి పశువుల కాళ్ళు గిట్టల్లో పుండ్లు, మరియు నాలుక మీద పుండ్లు అవ్వటం వలన సరిగ్గా నడవలేకపోవటం జరుగుతుందన్నారు. నోటి నుంచి అధిక చొంగ రావటం తద్వారా మేత సరిగ్గా మేయకపోవటం వలన నీరసం ఏర్పడి తద్వారా పాల ఉత్పత్తి తగ్గటం మరియు పని చేసే సామర్థ్యం గణనీయంగా తగ్గిపోవడం వంటి కారణాలు ఉంటాయన్నారు. దీంతో పాటు పాలు త్రాగే దూడల్లో మరణాలు సంభవించటం తద్వారా రైతులకు తీవ్రమైన ఆర్థిక నష్టం కూడా కలుగుతుందని తెలియజేశారు. వీటన్నింటిని నివారించాలంటే టీకా ఒకటే మార్గమని డాక్టర్ సి హెచ్ హైమావతి చెప్పారు. రైతులందరూ గ్రామాల్లో టీకాలు వేసినప్పుడు సకల వ్యాదుల నివారణకు పనికి వచ్చేఈ గాలికుంటు వ్యాధి టీకాలు పశువులకు తప్పకుండా వేయించుకోవాలని డాక్టర్ హైమావతి సూచించారు.

# ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లతోనే కుటుంబ పోషణ



బాడంగి. మార్చి1. మేజర్ న్యూస్:

ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లు తోనే ఎరుకులపాకలు గ్రామంలో పింఛన్లు అందుకుంటున్న లబ్ధిదారులు కుటుంబ పోషణకు ఉపయోగపడుతుందని టిడిపి పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పాలవలస గౌరు అన్నారు శనివారం ఆయన చేతుల మీదుగా ఆ గ్రామంలో పింఛన్ లబ్ధిదారులందరకు ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛను లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గిరిజనులందరూ నిరుపేదలని గతంలో కర్రతో తయారుచేసిన బుట్టలు తట్టలు తదితర వస్తువులన్నీ తయారుచేసి అమ్మకాలు జరపగా వచ్చిన ఆదాయంతో పూట గడిచేదని నేడు ఆ కులవృత్తి పనులన్నీ కాలగర్భంలో కలిసిపోయాయని నేడు ఆ నిరుపేదలందరూ ఎన్టీఆర్ భరోసా పథకం పింఛన్లు ద్వారా వచ్చిన డబ్బులు తోనే నెల మొత్తం గడుస్తుందని ఆయన అన్నారు కావున పింఛన్లను పెంచి పేద ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు పింఛన్ లబ్ధిదారులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# ఇంటర్ పరీక్షలకు 505 మంది హాజరు




నెల్లిమర్ల, మార్చి 1, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల సికెఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. సతివాడ మోడల్, నెల్లిమర్ల కేజీబీవీ, ఎంజెపిఎపి, అంబేద్కర్ గురుకులాలతో పాటు మరో మూడు ప్రయివేటు కళాశాలల విద్యార్థులకు ఇక్కడ కేటాయించారు. మొదటిరోజు పరీక్షకు 518 మందికి గాను 504 మంది విద్యార్థులు హాజరయ్యారు. 14 మంది గైర్హాజరయ్యారు. తొలిరోజు పరీక్ష ప్రశాంతంగా జరిగింది. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

# ఐసీయూ పేషెంట్ కు పింఛను అందజేత



నెల్లిమర్ల, మార్చి 1, మేజర్ న్యూస్:

మండలంలోని సీతారామునిపేట గ్రామానికి చెందిన లబ్ధిదారుకు పంచాయతీ కార్యదర్శి ఐసీయూలో పింఛను అందజేశారు. గ్రామానికి చెందిన బూర్లే సత్యం అనారోగ్యంతో విజయనగరంలోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పింఛను అందుకోవడానికి గ్రామంలోకి రాలేని పరిస్థితి. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి బంగార్రాజు సదరు ఆస్పత్రిలోని ఐసీయూ విభాగానికి వెళ్లి, పింఛన్ లబ్ధిదారు సత్యం వేలిముద్ర తీసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పింఛను నగదును అందజేశారు.

# నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



నెల్లిమర్ల, మార్చి 1, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ బి గణేష్ పోలీసు విధులు గురించి వివరించారు. రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు, వైర్లెస్ సెట్ ఆపరేషన్ తదితర అంశాలపై ఎస్ఐ గణేష్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



విజయనగరం బ్యూరో, మార్చి 01 , మేజర్ న్యూస్ :

ఇంటర్ మీడియట్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తనిఖీ చేశారు. శనివారం నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ నేపథ్యంలో విజయనగరం పట్టణంలోని శ్రీ చైతన్య, గాయత్రి కళాశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి వసతులను, వైద్య, త్రాగునీటి సదుపాయాలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటిండెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు శాతంపై ఆరా తీశారు. కొన్నిచోట్ల తరగతి గదుల్లో వెలుగు తక్కువగా ఉండటంతో, వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయాలని, విద్యార్థుల సీటింగ్ విధానాన్ని మార్చాలని సూచించారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం ఇవ్వకుండా అన్ని జాగ్రత్తలను తీసుకొని పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ కూర్మనాధరావు, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు కె.అప్పారావు పాల్గొన్నారు.

# ప్రజల కోసం న్యాయ పోరాటానికి సిద్ధం!

## -అక్రమ అరెస్టులకు భయపడం: మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం, మార్చ్ 1మేజర్ న్యూస్

ప్రజల కోసం న్యాయ పోరాటం చేస్తామని, అక్రమ అరెస్టులకు భయపడేదే లేదని విశాఖ దక్షిణ నియోజకవర్గ కో%-%ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార స్పష్టం చేశారు. దక్షిణ నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షురాలు కాకి పద్మ..శనివారం ఆశీలుమెట్ట కార్యాయంలో వాసుపల్లిని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసీపీ శ్రేణులతో కలిసి ఆయన పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. కాకి పద్మ మాట్లాడుతూ తనకీ అవకాశం ఇచ్చిన వైసీపీ పెద్దలతో పాటు వాసుపల్లికి కూడా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. జగనన్న సారధ్యంలో ప్రజా సేవకుడు వాసుపల్లి మళ్లీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. చేనేత కార్మికులకు అండగా నిలవాలని, ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా చూడాలన్నారు. అక్రమ అరెస్టులకెవరూ భయపడొద్దని, మనకండగా వైసీపీ అధినేత జగన్‌తో పాటు వాసుపల్లి కూడా అండగా ఉన్నారనే విషయాన్ని అంతా గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా వాణిజ్య విభాగ ప్రతినిధి సకల భక్తుల ప్రసాద్, సౌత్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ఆకుల శ్యామ్, 30వ వార్డ్ ప్రెసిడెంట్ దశమంతుల మణిక్యాలరావు, వేణు, అరుగుల రాజు, రామరాజు, రమణి తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపస్ ఇంటర్వ్యూలో.. 'మిలీనియం' నుంచి 27 మంది ఎంపిక



విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

భారతదేశంలో డిజిటలైజేషన్ పెరుగుదలతో, గత 12 నెలల్లో క్యాంపస్ నియామకాల్లో నైపుణ్యాలకు డిమాండ్ 10-15% పెరిగిందని మిలీనియం సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ సెంట్రల్ మేనేజర్ వరద రవికుమార్ పేర్కొన్నారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి విశాఖపట్నంలో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో పైథాన్/జావా/నెట్‌లో మంచి నైపుణ్యం కలిగిన దాదాపు 225 మంది బి.టెక్ ఫ్రెషర్లు/గ్రాడ్యుయేట్లు అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పదవి కోసం శనివారం పాల్గొన్నారని ఆయన వివరించారు. ఎంపికైన 45 మంది అభ్యర్థులలో 27 మంది మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి వచ్చారన్నారు. మిలీనియం ఎల్లప్పుడూ విద్యార్థులకు అధునాతన టెక్నాలజీలపై శిక్షణ ఇవ్వడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తుందని ఆయన ప్రకటించారు. గతవారం యలమంచిలి సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌తో నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 25 మంది విద్యార్థులు ప్లేస్‌మెంట్ పొందారని ఆయన గుర్తు చేశారు. అన్ని రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో ప్రతినెల జాబ్ ఫెయిర్‌లు మరియు క్యాంపస్ డ్రైవ్‌లను నిర్వహించడానికి ప్రయత్నాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరచుకోవడంపై దృష్టి పెట్టాలని, తద్వారా వారు నమ్మకంగా ఇంటర్వ్యూలను ఎదుర్కోగలరని ఆయన నొక్కి చెప్పారు. మిలీనియం డేటా సైన్స్, డేటా అనలిటిక్స్, %ఆబో%, డెవ్‌ఆప్స్ మరియు ఫుల్ స్టాక్స్ వంటి ట్రెండింగ్ కోర్సులను అందిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. వీటికి మార్కెట్లో అధిక డిమాండ్ ఉంది, పరిశ్రమ సంపన్నులైన అనుభవజ్ఞులైన అధ్యాపకులు చాలా నామమాత్రపు ధరలకు ఉన్నారు. "భార్గో ఇన్నోవేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, విశాఖపట్నంలో ప్రముఖ %×౦ ‌డ% బిజినెస్ సొల్యూషన్స్ ప్రొవైడర్, మంచి కెరీర్ అవకాశాలు ఉన్నాయి" అని ఆయన అన్నారు "భార్గో ఇన్నోవేషన్స్ నుండి అసిస్టెంట్ మేనేజర్ %ఎ=% వై. విశ్వనాథ్ రాజు మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వెబ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో కీలక పాత్ర పోషిస్తోందని, అభ్యర్థులు మెరుగైన కెరీర్ అవకాశాల కోసం డేటా సైన్స్ వంటి హై ఎండ్ సాఫ్ట్‌వేర్ కోర్సులతో తమను తాము అప్‌గ్రేడ్ చేసుకోవాలని ఆయన సూచించారు. మిలీనియం సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు బాగా గుర్తింపు పొందిన శిక్షణా కేంద్రమని మరియు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించడం ద్వారా నైపుణ్యం కలిగిన అభ్యర్థులను అందించినందుకు యాజమాన్యాన్ని అభినందించారు. తరువాత రెండు యాజమాన్యాలు ఎంపికైన అభ్యర్థులందరినీ అభినందించాయి. ఈ కార్యక్రమంలో సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ హెచ్.ఆర్ మేనేజర్ బి.దివ్య జ్యోతి, హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ జి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మొదలైన ఇంటర్ పరీక్షలు..



నరసన్నపేట మార్చి 21 మేజర్ న్యూస్:

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి. నరసన్నపేట పట్టణంలో వివిధ కళాశాలలో చదువుతున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు ఐదు పరీక్ష కేంద్రాలను కేటాయించిన బోర్డు అధికారులు. పరీక్షలు నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పోలీస్ బందోబస్తు, ఏర్పాటు చేశారు. కొన్ని పరీక్షా కేంద్రాలను పర్యవేక్షించిన నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.శ్రీనివాసరావు, ఎస్సై దుర్గాప్రసాద్. ఉదయం 7 గంటల నుండి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులతో సందడి వాతావరణం నెలకొంది.

## నాయి బ్రాహ్మణుల కులఅభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

### -రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటి కుర్తి రమేష్

**గొలుగొండ మండలం మార్చి 1 మేజర్ న్యూస్**



గొలుగొండ మండలంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేరె డెవలప్మెంటె కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ కూటమిప్రభుత్వం 2025- 2026 వార్షిక బడ్జెట్లో నాయి బ్రాహ్మణ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగింది. గతంలో ఉన్న ఆదరణ పథకానికి పునర్ ప్రారంభిస్తూ 1000 కోట్లు, అదేవిధంగా గతంలో నాయి బ్రాహ్మణ సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ 150 యూనిట్లు ఉండగా ప్రస్తుతం దాన్ని 200 యూనిట్లు పెంచడం జరిగింది.నాయి బ్రాహ్మణుల సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్ పథకానికి 450 కోట్లు బడ్జెట్లో ప్రవేశపెట్టడం జరిగింది. నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రివర్యులు పయ్యావుల కేశవసీఎం చంద్రబాబు నాయుడు కికొణిదెల పవన్ కళ్యాణ్ కిఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రు కిరాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాధికార కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ పేరూరు సత్యనారాయణ అనకాపల్లి జిల్లా సంఘం గౌరవ అధ్యక్షులు పుల్లేటికుర్తి చల్లారావు సూరిబాబు అనకాపల్లి జిల్లా సంఘం అధ్యక్షులు కేసనకుర్తిఅప్పారావు సెక్రటరీ కందిపప్పు గోవిందరావు పేకాట ప్రసాద్ దొడ్డవరపు ఈశ్వర రావు చీపురుపల్లి సత్యనారాయణ అల్లంకి బాబురావు కాజులూరు శీను కృతజ్ఞత తెలిపారు..

## నీలమ్మ వేపచెట్టు దేవస్థానం హుండీ లెక్కింపు



**విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్**

అస్సాంగార్డెన్స్ లోని శ్రీ నీలమ్మ వేప చెట్టు దేవస్థానం హుండీలను శనివారం లెక్కించారు. దేవస్థానంలో మహాశివరాత్రి వేడుకలు ముగిసిన నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 10 నుండి ఈ ఏడాది మార్చి ఒకటి వరకు హుండీలు లెక్కించగా రెండు లక్షల ఇరవై మూడు వేల 85 రూపాయల ఆదాయం లభించింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీ రమాబాయి, పర్యవేక్షకులు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కొవ్వూరి గాయత్రి పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి నుంచి రూ.5,72,460లు చెక్కులు పంపిణీ



**అక్కయ్యపాలెం, మార్చి 1, మేజర్ న్యూస్**

విశాఖ ఉత్తర నియోజకవర్గం లో శనివారము బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ శ్రీ పి విష్ణుకుమార్ రాజు చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నియోజకవర్గంలో అనారోగ్య నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నుండి పెట్టుకున్న వారికి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు గారు ఇందులో భాగంగా ఎం గాయత్రి 44 వార్డు చెందినవారికి 20,000/- కోరుబిల్లి దేవి 47 వ వార్డు 25600 /-మాధవ బోయిన వరుణ్ సందేశ్ 50,000/ 25 వార్డుకు చెందిన అభీ బాబుకి 66,700/- జామి జయదీప్ నందన్ కి రెండు లక్షల 50 వేలు చెక్కును అందజేశారు . మొత్తం 5,72,460/- చెక్కుల రూపంలో అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా ఉత్తర నియోజకవర్గం జనసేన కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, వెంకటేష్, ఆశీర్వాదం సుజాత,బిజెపి టిడిపి జనసేన వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు..

## సిహెచ్ నాగపురం శివారు పల్లా ఊరు లో ప్రమాద వ శాత్తువ్యక్తి మృతి

### -కృష్ణా దేవి పేట ఎస్ఐ వై తారకేశ్వరరావు



### తెలిపిన వివరాలు

**గొలుగొండ మండలం మార్చి 1 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలో సిహెచ్ నాగపూర్ పంచాయతీ శివార్ పల్లాపూర్ గ్రామానికి చెందిన మరిసా కృష్ణ %o%/0 సూర్యనారాయణ లేటు అతను కుమారుడు కృష్ణ శుక్రవారం రాత్రి భోజనం చేసి మేడపై నిద్రించి నాడు తెల్లవారుజాము సుమారు4:30 గంటలకు నిద్ర లేచి మూత్ర విచార్జినకు మేడ పైనుండి క్రిందికి దిగేటప్పుడు ప్రమాదవశాత్తు కాలుజారి మేడ కిందనున్న సిసి రోడ్డుపై పడిపోవడం వల్ల అతను తలకి బలమైన దెబ్బ తగలడం వల్ల అక్కడికక్కడే

## మునగపాకలో పెన్షన్ పంపిణీ చేస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**మునగపాక మార్చి 1 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ విజయకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు, ఈ సందర్భంగా పించనీదారులతో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మీ ఇంటికి వచ్చి పెన్షన్ ఇస్తున్నారా లేదా?, మీ దగ్గర ఏమైనా డబ్బులు తీసుకుంటున్నారా?,అడిగి తెలుసుకున్నారు, పించిని లబ్ధిదారులు అటువంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు,ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ కే సచి దేవి, ఎంపీడీవో ఎం ఉషారాణి, తహసిల్దార్ ఎస్ ఆదిమహేశ్వరరావు, ఈ ఓ ఆర్ డి ఎం సోమరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సింధు తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు.

### -ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిని: మంగతాయారు.



**కే కోటపాడు మార్చి 01( మేజర్ న్యూస్)**

ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్, కె. కోటపాడు పరిధిలోగల అన్ని అంగన్ వాడి కేంద్రములలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం "మహిళల మరియు బాలికల హక్కులు, సమానత్వం,మరియు సాధికారత కొరకు " అనే అంశంపై మార్చి ఒకటి నుంచి ఎనిమిదవ తేదీ వరకు వారం రోజులపాటు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని మంగతాయారు చెప్పారు. ఈ సందర్భంగా శనివారం గ్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కిశోరి బాలికలతో సైకిల్ ర్యాలీ, మహిళలతో ర్యాలీ , మొక్కలు నాటడం, బాల్య వివాహాలు నిషేధం, పౌష్టికాహారం, చిరుదాన్యాలు ఉపయోగించడం, యోగా, కిశోరి బాలికలకు వివిధ అంశాలపై కౌన్సిల్లింగ్,మహిళా అక్షరాస్యత పెంచడడం, మహిళా హక్కులు, లింగ నిర్ధారణ పై వ్యతిరేకంగా ర్యాలీ, మరియు బాలికలకు స్కిల్ ట్రైనింగ్ పై అవగాహన,సమానత్వం ఆర్థిక స్వాలంబన పై అవగాహన కల్పించుట జరుగుతుంది. శనివారం మొక్కలునాటడం, కిశోరి బాలికల తో సైకిల్ ర్యాలీ చేయించారు. జిల్లా పరిషత్ హై స్కూల్ల్ హెచ్ఎం, మహిళా టీచర్లు, కే.కోటపాడు అంగన్ వాడి కార్యకర్తలు కుమారి,లక్ష్మి, గౌతమీ, సూపర్ వైజర్లు ఎల్ బి సుశీల ఎన్. కళ్యాణి, ఎం. రాములమ్మ, జి. అదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మునగపాక పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్




**మునగపాక మార్చి1 మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన మునగపాక పోలీస్ స్టేషన్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం మునగపాక విద్యార్థినిలతో ఎస్ఐ పి ప్రసాదరావు ఓపెన్ హౌసు మరియు మెడికల్ క్యాంపు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు మన్మధరావు,రామకృష్ణ, పోలీస్ సిబ్బంది రమణ,సత్యనారాయణ,శివ తదితరులు పాల్గొన్నారు

## ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలు.

### -ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారిని: శ్రీ గౌరీ



**గొలుగొండ మండలం మార్చి 1 మేజర్ న్యూస్**

గొలుగొండ మండలంలోఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్,పరిధిలోగల అన్ని అంగన్ వాడి కేంద్రములలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం "మహిళల మరియు బాలికల హక్కులు, సమానత్వం,మరియు సాధికారత కొరకు " అనే అంశంపై మార్చి ఒకటి నుంచి ఎనిమిదవ తేదీ వరకు వారం రోజులపాటు పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని శ్రీ గౌరీచెప్పారు. ఈ సందర్భంగా శనివారం గ్రామాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కిశోరి బాలికలతో సైకిల్ ర్యాలీ, మహిళలతో ర్యాలీ , మొక్కలు నాటడం, బాల్య వివాహాలు నిషేధం, పౌష్టికాహారం, చిరుదాన్యాలు ఉపయోగించడం, యోగా, కిశోరి బాలికలకు వివిధ అంశాలపై కౌన్సిల్లింగ్,మహిళా అక్షరాస్యత పెంచడడం, మహిళా హక్కులు, లింగ నిర్ధారణ పై వ్యతిరేకంగా ర్యాలీ, మరియు బాలికలకు స్కిల్ ట్రైనింగ్ పై అవగాహన,సమానత్వం ఆర్థిక స్వాలంబన పై అవగాహన కల్పించుట జరుగుతుంది. జిల్లా పరిషత్ హై స్కూల్ల్ కంఠం ఊటీ హెచ్ఎం, సరోజినిమహిళా టీచర్ల్,లు అంగన్ వాడి సూపర్వైజర్ లు సత్య శ్రీ సత్యవతి అంగన్వాడి టీచర్లులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అడపవలస పాఠశాలలో సందర్శించిన ఎటిడబ్ల్యుఓ



**దుంబ్రిగుడ , మార్చి01,మేజర్ న్యూస్ :-**

మండలంలోని సాగర పంచాయతీ అడపవలస జిపిఎస్ టి డబ్ల్యూ పాఠశాలను ఏటీడబ్ల్యూఓ అధికారి మల్లికార్జున రావు ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయుల విద్య బోధనను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న విద్య పై ఆరా తీశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో వెంకటేశ్వర స్వామి..

**నరసన్నపేట మార్చి 1మేజర్ న్యూస్ :**



నరసన్నపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో శనివారం వెంకటేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి పెద్ద సంఖ్యలో భక్తుల దర్శించుకుని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశేష అలంకరణతో స్వామి వారిని, అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం భాగ్యం కల్పించారు. అపురూపాలంకరణతో స్వామి దివ్య స్వరూపాన్ని దర్శించిన భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి సాయి కృష్ణమాచార్యులు.

## నగరంలో ఇంటర్మీడియట్ వ్రాత పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి



**శ్రీకాకుళం,మార్చి 01, మేజర్ న్యూస్:**

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి అదేశించారు. ఉదయం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు నేపథ్యంలో శ్రీకాకుళం నగరంలో ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు విధులు నిర్వర్తించాలన్నారు.పరీక్షలు పూర్తయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అభ్యర్థులకు నిర్దేశించిన సమయం లోపు కేంద్రాలలోనికి అనుమతించాలన్నారు అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి సెల్ఫోన్లు,స్మార్ట్ వాచెస్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతికి వీల్లేదని అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున అభ్యర్థులు మినహా ఇతరులను అనుమతించరాదు అని సూచించారు.పరీక్షా కేంద్రాల చుట్టుపక్కల ఉండే జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసిన వరకు తెరవడానికి వీలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. అభ్యర్థులు మాస్ కాపీయింగ్,మాల్ ప్రాక్టీస్ వంటి పాల్పడుకుండా పరీక్ష నిర్వాహకులు,అధికారులు సమన్వయంతో పటిష్టంగా విధులు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద అప్రమత్తంగా బందోబస్తు విధులు నిర్వర్తించాలని పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లా ఎస్పీ సూచించారు.

## మండలంలోని పలు గ్రామంలో నాటు సారా పై అవగాహన సదస్సు.





**కే కోటపాడు మార్చి 01 ( మేజర్ న్యూస్)**

కె.కోటపాడు మండలంలోని కోరువాడ, కొత్తభూమి, పెంద్రంగి, గవరపాలెం గ్రామంలో చోడవరం ఎక్సైజ్ సీఐ కె.వి పాపునాయుడు చోడవరం వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సారా నిర్మూలన కోసం చేపట్టిన నవోదయం 2.%ఉ% లో భాగంగా నాటు సారా పై అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. మండలంలోని అన్ని గ్రామంలో నాటు సారాయి సమూలంగా నిర్మూలన కోసం అవగాహన సదస్సులు ఏర్పాటు చేయటం, నాటు సారాయి తాగటం వలన కలిగే దుష్ప్రభావాలను తెలియజేయడం. నాటుసారా ప్రభావం ఉన్న అన్ని గ్రామాల్లో గ్రామకమిటీలు ఏర్పాటుచేసి, గ్రామకమిటీల్లో గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు గా ఉంచుతూ నాటు సారా నిర్మూలనకొసం నవోదయం 2.%ఉ%.కార్యక్రమాలు ప్రారంభించటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చోడవరం ఎక్సైజ్ సిబ్బంది తో పాటు, గ్రామ సర్పంచులు, గ్రామంలోని గ్రామ పెద్దలు. యూత్ సభ్యులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత వైద్య శిబిరం



దుంబ్రిగుడ ,మార్చి 01, మేజర్ న్యూస్:-

మండలంలోని అరమ పంచాయతీ కేంద్రంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నామని ఎంపీడీవో ప్రేమ్సాగర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గిరిజన ఆరోగ్య అభివృద్ధికి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణకు చర్యలు చేపట్టిందన్నారు. అరమలో జరిగే శిబిరంలో వైద్య నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలను నిర్వహిస్తారని చెప్పారు. సాధారణ వ్యాధులతోపాటు పలు రకాల వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక పరీక్షలు జరుగుతాయని అన్నారు. గిరిజనులు పాల్గొని ఉన్నత వైద్యం పొందాలని ఆయన కోరారు.

## ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి.

### -జిల్లా వ్యవసాయ అధికారి :బి మోహన్ రావు.



కే కోటపాడు మార్చి01( మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లాలోని జిల్లావ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా వ్యవసాయధికారి బి. మోహన్ రావు వ్యవసాయ అధికారులకు శనివారం ఆదేశాలు జారీ చేశారు. కె సంతపాలెం గ్రామములో లబ్ధిదారులకు పెన్షన్స్ ను ఇంటి వద్దకే వెళ్లి అందేశారు. కె సంతపాలెం రైతు సేవ కేంద్రం లో గ్రామ ఉద్యాన సహాయకురాలు మరియు గ్రామా రెవిన్యూ అధికారి సమక్షంలో ఆన్లైన్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పెండింగ్ ఉన్న రికార్డులను పరిశీలించారు. ఎప్పటికప్పుడు పెండింగ్ లేకుండా వెంటనే ఆమోదించాలని వి ఆర్ ఓ ను ఆదేశించారు. ఇప్పటికి మండలం లో 9300 మందికి రిజిస్ట్రేషన్ చేసారని, ఇందులో 4250 మంది పి ఎం కిసాన్ అర్హులు ఉన్నారని, ఇంకా 4200 పి ఎం కిసాన్ లబ్ధిదారులు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ లో నమోదు చేయాలన్నారు. అన్ని గ్రామా ల లో ఈ ప్రక్రియను త్వరతగతిన పూర్తి చెయ్యాలని సూచించారు , అదే విధంగా ఆన్లైన్ చేస్తున్నప్పుడు వచ్చు సాంకేతిక పరమైన ఇబ్బందులను తెలియచేయాలని ఆదేశించారు. తదుపరి మండలం లో గల గొండుపాలెం, కె. కోటపాడు, వారాడ గ్రామమును సందర్శించి ఈ ఐ పంట నమోదును మరియు సూపర్ చెక్ లను పర్యవేక్షించారు. గొండుపాలెం పొలాలను పరిశీలించి చౌడు నేల ను గమనించి మట్టి పరీక్షలు చెయ్యాలని అదే విధంగా జిప్సం ను దమ్ముల సమయంలో వేసి చౌడును అరికట్టాలని రైతులకు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమము లో మండల వ్యవసాయాధికారి సోమ శేఖర్, కె సంతపాలెం సచివాలయం సిబ్బంది, కె సంతపాలెం,గొండుపాలెం, వారడ, కె. కోటపాడు వి ఆర్ ఓ లు, వి ఏ ఏ , వి హెచ్ ఏ లు రైతులు బండారు ముత్యపాత్రుడు,లెక్కల ముత్యాలనాయుడు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## 5వ తేదీన కార్మిక సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్.

### -విశాఖ సెంట్రల్ లేబర్ ఆఫీస్లో చర్చలకు యజమానులు హాజరుకావాలి.- అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం.



అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్:

మండలంలోని బవులువాడ గ్రామంలో గల సంఘం కార్యాలయం 'శ్రామిక భవన్' లో క్వారీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు కోన మోహన్ రావు మాట్లాడుతూ "తమ లాభాలకు కారణమైన కార్మికుల కూలీ రేట్లు పెంచాల్సిన క్వారీ యజమానులు, వేతన ఒప్పందం కాలం పూర్తయి, రెండు ఏళ్ళు గడుస్తున్నా,11వ వేతన ఒప్పంద చర్చలకు రాకుండా మొండికేస్తున్నారని, దీనిపై కార్మిక సంఘం జిల్లా కలెక్టర్ కు, ఆర్డీవోకు, ఎంపీ, ఎమ్మెల్యేలకు, కేంద్ర, రాష్ట్ర లేబర్ అధికారులకు ధర్నాలు చేసి, వినతి పత్రాలు సమర్పించిందన్నారు. అయినాసరే యజమానుల నుండి నేటికీ స్పందన లేదని, ప్రస్తుతం కేంద్ర కార్మిక శాఖ కార్యాలయం, రీజనల్ లేబర్ కమిషనర్ (విశాఖపట్నం) నుండి మార్చి 5వ తేదీ, మధ్యాహ్నం 3 గంటలకు ఇరు వర్గాలు చర్చలకు రావాలని కార్మిక సంఘానికి, 38 మంది క్వారీ, క్రషర్స్ యజమానులకు నోటీసులు పంపించింది అన్నారు. ఇప్పటికైనా యజమానులు స్పందించి కార్మిక సమస్యల పరిష్కారానికి జాయింట్ మీటింగ్ కు హాజరు అవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ మీటింగ్ కి వచ్చి, కార్మిక సమస్యలను పరిష్కరించ లేనట్లయితే కార్మికులు తదుపరి కార్యాచరణకు సిద్ధపడాల్సి ఉంటుందని ప్రకటించారు. ఈ సమావేశంలో క్వారీ కార్మిక సంఘం కమిటీ సభ్యులు సిహెచ్ రమేష్ , ఎస్ అప్పలనాయుడు, ఏ అప్పలనాయుడు, జి చిన్నా, విష్ణు, డి జగ్గారావు, సిహెచ్ చిన్నారావు, కే నాయుడు, జి శ్రీను, జి దుర్గాప్పారావు, లింగ, జి రమణ, మామిడిపాలెం, మాకవరం, బవులవాడ, మార్టూరు గ్రామాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణా దేవి పేటపరీక్ష కేంద్రాల వద్ద సి ఆర్సిపి144 సెక్షన్ అమలు.

### -చీఫ్ సూపరిడెంట్ రుత్తల గంగరాజు ఒక ప్రకటనలో తెలిపారు



మార్చి 01, మేజర్ న్యూస్ :

గొలుగొండ మండలంలో కృష్ణా దేవి పేట లో జూనియర్ కళాశాల సెంటర్ లో ఇంటర్మీడియట్ పరీక్షలు 1 తేదీ నుండి 20 తేది వరకు పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జూనియర్ కళాశాల ఆవరణలో 144 సెక్షన్ అమల్లో ఉన్నది అని చీ ప్ తెలియపరిచారు స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో పాటుగొలుగొండ ఏపీ ఆర్ మరియు కస్తూర్బాయ్ కళాశాల విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగింది పరీక్షా కేంద్రంలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎటువంటి మాస్ కాపింగు జరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని చీ ప్ సూపరిండెంట్ తెలియపరిచారు

## భీమిలి టి. డి. పి. కార్యాలయం లో మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన, నిర్ధారణ పరీక్షలు



భీమునిపట్నం, మార్చి 01, మేజర్ న్యూస్ :

స్థానిక టిడిపి కార్యాలయం లో శనివారం ఉదయం 9 గం. ల నుండి భీమిలి నియోజకవర్గం శాసనసభ సభ్యులు గంటా శ్రీనివాసరావు గారి ఆశీస్సులతో, యువ నాయకులు గంటా రవితేజఆధ్వర్యంలో ఒమేగా హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మహిళలకు ఉచిత బ్రెస్ట్ క్యాన్సర్ అవగాహన, నిర్ధారణ పరీక్షలు మరియు అందరికి జనరల్ పరీక్షలను నిర్వహిచడం జరిగింది. ఒమేగా హాస్పిటల్ డాక్టర్స్ దివ్య సౌజన్య, మురళిధర్ మరియు సిబ్బంది పరీక్షలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఒమేగా హాస్పిటల్ మేనేజర్ పి. వి. కె. కిషోర్,భీమిలి జోన్ 1,2,3,4 వార్డులలో ఉన్నటువంటి తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా నూకరాజు, తమ్మిన సూరిబాబు, పిట్ట సురేష్, పాసి నర్సింగరావు, పాసి త్రినాథ్, గొలగాని నరేంద్ర కుమార్, చురకల రమణ, జి. పోల్లిరాజు, శివ, సింగ్, దాసరి వెంకట్, జీవన్, ప్రసాద్ మాష్టర్ తదితరులు పాల్గొన్నారు.

## పోరాటయోధుడు కామ్రేడ్ బాబురావు కు కన్నీటి వీడ్కోలు



తగరపువలస, మార్చి 01, మేజర్ న్యూస్ :

యువజన సమైక్య నాయకుడిగా రాజకీయ ప్రస్తావాన్ని ప్రారంభించిన కామ్రేడ్ అల్లు బాబురావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా చిట్టివలస జ్యూట్ లేబర్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం కార్మిక వర్గానికి ప్రజాలు వారి హక్కుల సాధనకు అనేక ఉద్యమాలు లో కీలక పాత్ర వహించారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి చిట్టివలస లేబర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పడాల రమణ గుర్తు చేశారు. మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో అనేక వడదెడుకులను ఎదుర్కొని ఒకపక్క ఆర్థిక సమస్యలు నప్పడికి తాను నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస విడిచే వరకు జెండా పట్టి జనంలో బ్రతికిన నిజమైన ఎర్రజెండా ముద్దుబిడ్డ కామ్రేడ్ అల్లు బాబురావు అని అన్నారు. శనివారం ఉదయం కామ్రేడ్ బాబురావు నివాసం వద్ద అంతిమయాత్ర ప్రారంభానికి ముందు ఆయన పూల మాలలు, పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కొండపేట స్మశాన వాటి వరకు అంతిమయాత్ర కొనసాగింది. చిట్టివలస లేబర్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొండపు ఈశ్వరరావు అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి. హెచ్. రాఘవేంద్రరావు, సి. పి. ఐ. నాయకులు మరుపల్లి అప్పలరాజు, మాజీ ఎంపీపీ గాడు వెంకటప్పడు, గాడు వెంకటనారాయణ, గుడ్డాల ఎల్లయ్య,మొత్తంశెట్టి మహేష్. వైఎస్ఆర్ సీపీ నాయకులు అక్రమాని రామనాయుడు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి, జీవీఎంసీ 3వ వార్డు పట్టణ అధ్యక్షులు గంట నూకరాజు, మాజీ కౌన్సిలర్లు పిట్టా సురేష్, చిలక నర్సింగ రావు, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, ఎర్నింటి వెంకట్రావు, మావూరి సన్యాసమ్మ, సింగిడి అప్పారావు ఎం.వి గురుమూర్తి. వైయస్సార్ టి యు సి వర్కింగ్ ప్రెసిడెంట్ . జీరు వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి చిల్ల వెంకటరమణ, కాంగ్రెస్ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దల్లి అప్పల రెడ్డి, ఎం ఆదినారాయణ, సిఐటియు నాయకులు ఎస్. అప్పలనాయుడు, భాగం లక్ష్మి , టి ఎన్ టి యు సి. వర్కింగ్ ప్రెసిడెంట్ నరవ రామారావు, సాడి అచ్చారావు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు. ఎం మన్మధరావు. నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ.రెహమాన్. పి చంద్రశేఖర్. మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఏ విమల, స్థానిక సిపిఐ. ఏఐటియుసి నాయకులు కానరి రాంబాబు . చిల్ల. రాంపైడి. ఎరుషు అప్ప నరసయ్య., మోర అప్పలరాజు, నూలు ఆదినారాయణ, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక భద్రత పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో జానకి



ఆనందపురం మార్చి 1 మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలో మార్చి 1వ తారీకున ఉదయం 7:00 గంటల నుంచి ప్రారంభమయ్యింది. మండలంలోని 18 సచివాలయాల సిబ్బంది సమర్థవంతంగా పంపిణీ నిర్వహించి సాయంత్రం 5:00 గంటల వరకు మొత్తం పెన్షన్లలో 95.55% పంపిణీ పూర్తయ్యింది. ఎంపీడీవో డా. వి. జానకి గంభీరం గ్రామ పంచాయతీ లో పెన్షన్ పంపిణీని తనిఖీ చేశారు.పింఛనుదారుల ఇంటి దగ్గర నుంచి 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పింఛను పంపిణీ జరిగినప్పుడు పింఛనుదారుల ఇంటి నుండి పంపిణీ చేయు ప్రదేశం మధ్య దూరం మొబైల్ అప్లికేషన్లో చూపించడ%శీ% జరిగినది. పింఛను పంపిణీ చేసే అధికారులు 300 మీటర్ల కంటే ఎక్కువ దూరంలో పింఛను పంపిణీ చేయదలచిన కారణాలను మొబైల్ అప్లికేషన్లో నమోదు చేసి పింఛను పంపిణీని చేసియున్నారు.సాయంత్రం 5:00 గంటల సమయానికి మండలంలోని మొత్తం 8,224 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 3,49,86000/-ల సాంఘిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయబడినట్లు మిగిలిన పెన్షన్లు సోమవారం పంపిణి జరగనునట్లు ఎంపీడీవోడా. వి. జానకి తెలిపారు.

## ఘనంగా ఆర్కే మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవం



పరవాడ, మార్చి 1, మేజర్ న్యూస్

విద్యార్థి దశలోనే పిల్లలకు సైన్స్ పాఠాలు బోధనతో పాటు ప్రయోగాలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో మంచి సైంటిస్టులు అవుతారని ఎంఈఓ ఏం.దివాకర్ అన్నారు .శనివారం జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా పెద ముషిడివాడ ఆర్ కె మోడల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సైన్సు డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. అనంతరం వాటిని చూస్తున్న ఆహ్వానితులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు నమూనాల గురించి వివరించారు. విద్యార్థులు చూపరులను ఆకట్టుకునే విధంగా వివిధ నమూనాలను ప్రదర్శించారు. సైన్స్ డే ప్రదర్శనను ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి దివాకర్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ సందర్భంగా వివిధ నమూనాలను తయారు చేసి వాటిని వివరించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంఈఓ దివాకర్ ను ప్రిన్సిపాల్ మల్లిక సన్మానించి, షీల్డ్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్ మల్లిక, ఉపాధ్యాయులు శైలజ, జోష్ణ, గిరిజ, మంగ ,మోహిని, దీపిక, సంజీవని ,లావణ్య, త్రివేణి తో పాటు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే తోటలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట.



కొత్తవలస మార్చి 1 మేజర్ న్యూస్.

మండలంలోని రామలింగాపురం గ్రామ సమీపంలోని దేవాడ. ముసిరం గ్రామాల మధ్యలో మామిడి తోట లో వెలసిన తోటలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట నిర్వహిస్తున్నట్లు దుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు ఏరువాక వెంకటరమణ తెలిపారు. కొత్తవలస పంచాయతీ పరిధిలోగల కుమ్మరబంజిరి గ్రామానికి చెందిన కోన అచ్చిబాబు వెంకటేశ్వరి (బుజ్జమ్మ )దంపతుల. కిరణ్ కుమార్. భాగ్య సుకన్య దిలీప్ కుమార్ ల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారి విగ్రహం ప్రతిష్ట మహోత్సవం ఓం సదనం ఆధ్యాత్మిక జ్ఞానపీఠ వ్యవస్థాపకులు ఆగమ పండితులు. బ్రహ్మశ్రీ అంపోలు ఉమామహేశ్వర శర్మ మంత్రుత్వాలు నడుమ ఆదివారం ఉదయం ఏడు గంటల 26 నిమిషాలకు ఉత్తరాభద్ర నక్షత్ర మీన లగ్నమందు జరుగునని వెంకటరమణ తెలిపారు . ఉదయం నుండి నిత్యార్చనలు. శేష హోమములు జయాది హోమములు. పూర్ణ హుతి జరపు జరుగుతాయని కోరిన కోర్కెలు తీర్చే అమ్మవారిగా పేరుగాంచిన తోటలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని భక్తులంతా విచ్చేసి విగ్రహ ప్రతిష్ట లో పాల్గోవాలన్నారు . అదేవిధంగా మధ్యాహ్నం ఏర్పాటు చేయబోయే భారీ అన్న సమారాధనలు తీర్థప్రసాదాలను స్వీకరించాలని ఆయన కోరారు

## ఏఎల్ పురం హైస్కూల్ లో ఫేర్ వెల్ కార్యక్రమం

### -ఈ కార్యక్రమంలో ఎంఈవోలు సత్యనారాయణ, మూర్తి,





గొలుగొండ మండలం మార్చి 1 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలో ఎ.ఎల్.పురం గ్రామపంచాయతీలో జడ్పీ హైస్కూల్ లో ఫేర్ వెల్ఈ కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థినిలు అందరూ కలిసి ఫేర్వెల్ లో మీటింగ్ లో ఆటపాటలతో ఉల్లాసంగా గడుపుతారు మరియు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ లు సత్యనారాయణ మూర్తి హై స్కూల్ హెచ్ఎం నాగభూషణం స్కూల్ కమిటీ చైర్మన్ లగుడు రాజుల నాయుడు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఎన్ఎస్ఆర్ ఐ టి లో టెక్నిమ్బల్ -2025




ఆనందపురం మార్చ్ 1మేజర్ న్యూస్

ఆనందపురం మండలంలోని శొంఠ్యాం నడింపల్లి సత్యనారాయణ రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో టెక్నిమ్బల్ 2025 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇందిరా గాంధీ ఢిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ విమెన్, ఢిల్లీ లోని సీఎస్ఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ రామ్ నారాయణ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు టెక్నిమ్బల్ 2025 కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం లోని వివిధ కళాశాలల నుండి 500కుపైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఉత్సవంలో విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే పలు పోటీలు, ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి, అందులో ముఖ్యంగా పేపర్ , పోస్టర్ ప్రదర్శనలు,టెక్నికల్ క్విజ్,ఐడియథాన్,ప్రాజెక్ట్ ఎక్స్పో,కోడ్ విన్యాసం టెక్నికల్ ట్రెజర్ హంట్,బ్రిడ్జ్ బస్ట్,స్టార్టప్ ఐడియా మోడలింగ్ , 3డి ప్రింటింగ్ అందరు విభాగాధిపతులు ( హెచ్ ఓ డి ఎస్ ) ఉత్సాహంగా పాల్గొని తమ విభాగాల స్థాయిలో ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ప్రఖ్యాత విద్యా సంస్థల నుండి ఆహ్వానించబడిన న్యాయనిర్ణేతలు పోటీదారుల ప్రతిభను అంచనా వేసి ప్రామాణికతను పెంచారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్, సిఎమ్ఓ డాక్టర్ పి.ఎస్. రాజు, కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎన్. ప్రసాద రాజు విద్యార్థులు, నిర్వాహకులను అభినందించారు. విద్యార్థులు నూతన ఆవిష్కరణలను పరిశీలించడానికి, సాంకేతికతపై లోతైన అవగాహనను పెంపొందించడానికి ప్రోత్సహించారు. టెక్నిమ్బల్ 2025 విద్యార్థులకు తమ సాంకేతిక నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, కొత్త ఆలోచనలను పంచుకునేందుకు,తమ జ్ఞానాన్ని విస్తరించేందుకు అద్భుతమైన వేదికగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు

## ఊరంతా ఏకమై బాధిత కుటుంబాన్ని ఆదుకున్నారు



రావికమతం మార్చి 1 మేజర్ న్యూస్ :

మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ గెంజి ప్రసాద్ కుటుంబాన్ని ఊరంతా ఏకమై ఆదుకున్నారు. అతి చిన్న వయసులోనే రెండు కిడ్నీలు పాడై మరణించిన ప్రసాద్ భార్య సత్యవతికి గ్రామస్థులు శనివారం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విశాఖపట్నంలో వాచ్మెన్ గా పనిచేస్తున్న ప్రసాద్ పది రోజుల క్రితం మరణించారు. ఇతని సంపాదన పైనే భార్య సత్యవతి ఇద్దరు చిన్నపిల్లలు జీవిస్తున్నారు. భర్త ప్రసాద్ అకాల మరణంతో భార్య సత్యవతి ఇద్దరు పిల్లలను సాకడం ఎలా అని ఆందోళనతో దుఃఖ సాగరంలో మునిగి ఉందని గుర్తించిన గ్రామస్తులు ఈమె కష్టాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు దీనికి స్పందించిన పలువురు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ మొత్తాన్ని సత్యవతి కుమార్తె భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా సుకన్య పథకంలో డిపాజిట్ చేసిన పత్రాన్ని అందజేశారు.

# జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

## -పోలీస్ స్టేషన్లో విద్యార్థినిలు, మహిళలకు మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ఏర్పాటు. - మహిళలు, బాలబాలికల భద్రతకు భరోసా కల్పించాలి.- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా.







**అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీస్ స్టేషన్లలో మహిళల భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా మెడికల్ క్యాంపు, ఓపెన్ హౌస్ ను సందర్శించిన మహిళలు, విద్యార్థినిలు కు స్టేషన్ ఎస్ఐ/సిఐలు పోలీస్ స్టేషన్ లో జరుగు విధులు పట్ల అవగాహన కల్పించారు. అలాగే మహిళా చట్టాలు, ఫోక్సో యాక్ట్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ బాడ్ టచ్, సామాజిక మాధ్యమాలు, సైబర్ క్రైమ్స్ పై తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళలు, చిన్నారులు ఎలాంటి ప్రమాదంలో చిక్కుకున్నా వెంటనే సహాయం అందించేలా హెల్ప్‌లైన్ నంబర్లు వారికి తెలియజేసి, అత్యవసర సమయాల్లో కాల్ చేసి పోలీసులు సహాయం పొందాలన్నారు.మహిళల భద్రత కోసం హెల్ప్‌లైన్ నంబర్లు. చైల్డ్ హెల్ప్ లైన్: 1098 ఉమెన్ హెల్ప్ లైన్: 181 పోలీస్ హెల్ప్ లైన్: 100 / 112 సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్: 1930ఈగల్ హెల్ప్ లైన్: 1972 అనకాపల్లి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 9440904229 మెరుగైన భద్రత కోసం ప్రత్యేక చర్యలు. ప్రత్యేక పెట్రోలింగ్. మహిళల రద్దీ ప్రాంతాల్లో అదనపు భద్రతా ఏర్పాట్లు.సైబర్ అవగాహన కార్యక్రమాలు.ఆన్‌లైన్ మోసాల నివారణ కోసం ప్రజలకు అవగాహన. మహిళలు, బాలికల భద్రతకు కార్యక్రమాలు. విద్యాసంస్థలు, ఉద్యోగ ప్రదేశాల్లో మహిళా భద్రతపై శిక్షణా కార్యక్రమాలు.స్పందన టీమ్‌లు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు ప్రత్యేక బృందాల ఏర్పాటు చేశామన్నారు. మహిళలందరూ ఈ సేవలను వినియోగించుకుని, ఎలాంటి అన్యాయం జరిగిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ తుహిన్ సిన్హా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినిలకు అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ.శ్రీనివాసులు తమ సిబ్బందితో అవగాహన కల్పించారు.

# మరింత పటిష్టంగా నూతన మోటారు వాహన చట్టం.

## -కొయ్యూరు సీఐ పీవీ రమణ





**కొయ్యూరు మార్చ్ 1మేజర్ న్యూస్ :**

హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి, జిల్లా పోలీస్ కమిషనర్ సూచనల మేరకు ఈనెల ఒకటవ తేదీ నుండి (1-3-2025) నూతన మోటారు వాహన చట్టం నిబంధనల ప్రకారం ఉల్లంఘన పై పెంచిన జరిమానా వివరాలను, నియమాలను కొయ్యూరు సీఐ పి వి రమణ, ఎస్సై కిషోర్ వర్మ పత్రిక ముఖంగా తెలియజేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. లైసెన్సు లేని వ్యక్తి వాహనం నడిపిన యెడల గతంలో 500రూ జరిమానాను , నూతన చట్టం ప్రకారం5000రూలకు పెంచారని, అలాగే లైసెన్సు లేని వ్యక్తికి వాహనం ఇచ్చిన ఎడల వాహన యజమానికి గతంలో జరిమానా 1000 రూ కాగా ప్రస్తుతం 5000 రూపాయలకు పెంచారు. మైనర్ వాహనం నడిపిన యేడల 500 జరిమానాను 10000ల రూపాయలకు పెంచారు. అతివేగంగా వాహనం నడిపిన యెడల చిన్న వాహనాలకు 400రూ జరిమానాను, ప్రస్తుతం 1000 రూపాయలకు పెంచారు.పెద్ద వాహనాలకు 500 రూపాయల నుండి 2000 రూపాయలుగా నిర్ధారించారు.ప్రమాదకరంగా ( అతివేగంగా) వాహనం నడిపిన వారికి 1000 రూపాయల నుండి మొదటిసారిగా 2000, రెండవ దఫా 10000రూ జరిమానా విధించబడునని, రిజిస్ట్రేషన్ లేదా ఫిట్నెస్ లేని వాహనాలను నడిపిన వారికి మొదటిసారి 5000, రెండోసారి 8000వేలు విధించబడునని, వాహనాలతో రేసింగ్ చేస్తే మొదటిసారి ఐదువేల రూపాయలు రెండవసారి పదివేల రూపాయలు జరిమానా విధించబడును. అలాగే సీటు బెల్టు ధరించలేని వారికి 1000 రూపాయలు, హెల్మెట్ ధరించలేని వారికి 1000 రూపాయలు,సైలెన్సర్ మార్చి పెద్ద శబ్దాలు చేస్తూ వాహనాలు నడిపిన వారికి మొదటిసారి వెయ్యి రూపాయలు రెండోసారి 2000 రూపాయలు. ఇన్సూరెన్స్ లేని వాహనం నడిపిన వారికి మొదటిసారి 2000 రెండోసారి 4వేల రూపాయలు జరిమానా విధించబడునని కొయ్యూరు సీఐ వెంకటరమణ హెచ్చరించారు. అనంతరం ఈ నూతన చట్టాలపై కాకరపాడు కూడలిలో ప్రజలకు అవగాహన కల్పించారు.

# ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు



**భీమునిపట్నం, మార్చి 01, మేజర్ న్యూస్ :**

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. 548 మంది విద్యార్థులకు 525 మంది హాజరయ్యారు. 23 మంది విద్యార్థులు హాజరు కాలేదు. జనరల్ విద్యార్థులు 311 మందికి 6 గురు హాజరు కాలేదు. ఒకేషనల్ విద్యార్థులు 237 మందికి 17 మంది హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ ఎస్. రామూర్తి తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదు. పోలీసులు వారు సెంటర్ దగ్గర 144 సెక్షన్ విధించారు. సి. సి. కెమెరా పరివేక్షణలో పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు ఉదయం 8 గంటలనుండి 12 గంటల వరకు జరిగాయి.

# ఘనంగా సెయింట్ క్లారట్ వార్షికోత్సవం..

## - విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల కృషి అభినందనీయం. - నాణ్యమైన గుణాత్మక విద్యను అందిస్తున్న క్లారెట్.- : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి





**నరసన్నపేట మార్చి 1 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట జమ్ము జంక్షన్ వద్ద ఉన్న సెయింట్ క్లారెట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల 23వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వివరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు రమణమూర్తి మాట్లాడుతూ 23 సంవత్సరాల క్రితం స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు ఈ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని ఆనాటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ నరసన్నపేట పరిసర ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించేందుకు సెయింట్ క్లారెట్ పాఠశాల కృషి చేస్తుందని, విద్యార్థినీ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతుందని, పాఠశాల నిర్వాహకులు విద్యార్థుల ప్రగతికి చేస్తున్న కృషిని అభినందించారు. పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఎం. నందిని, ప్రభుత్వ వైద్యులు నరసన్నపేట, ఎం. మనీషా, ప్రభుత్వ వైద్యులు తిలారు, ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరవ్వడం హర్షించదగ్గ విషయమని, విద్యార్థుల అభివృద్ధికి పాఠశాల అందిస్తున్న ఇదే నిదర్శనం అని అన్నారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఐఐటి పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, వివిధ రకాల పోటీ పరీక్షలలో, వార్షిక పరీక్షలలో, విద్య, ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, మెడల్స్ మెమొంటోలను అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పేడాడ దాలినాయుడు, సంజీవరావు మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్, జేమ్స్ మేనేజర్ అండ్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ బాలా కుమార్, వైస్ ప్రిన్సిపల్ శిబూ, పూర్వపు పాఠశాల ప్రిన్సిపల్స్, ఫాదర్స్, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అవంతి డిగ్రీ కళాశాల ఉత్తమ ఫలితాలతో విజయకేతనం

**తగరపువలస, మార్చి 01, మేజర్ న్యూస్ :**

ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం ఇటీవల విడుదల చేసిన డిగ్రీ ఐదవ సెమిస్టర్ ఫలితాల్లో తగరపువలస అవంతి డిగ్రీ కాలేజ్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. బియస్సి నందు నగిరెడ్ల అలేఖ్య 9.83 మార్కులతో విశాఖపట్నం టౌన్ టాపర్ గా నిలిచింది. అలాగే దొంతల ధనలక్ష్మితో సహా 10 మంది విద్యార్థులకు 9.20 కన్నా అధిక మార్కులు సాధించారు. బికామ్ - కంప్యూటర్ అప్లికేషన్స్ నందు పొట్నూరు భవ్య 8.50 మరియు తెడ్లపు తేజస్విని 8.50 సహా 5 గురు విద్యార్థులకు 8.30 కన్నా అధిక మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ( అవంతి శ్రీనివాసరావు) , డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పిన్నింటి రామకృష్ణ, నాగరాజు, శ్రీనివాసరావు, రాధిక తదితర అధ్యాపకులు అభినందించారు.

# మహిళా దినోత్సవ వారోత్సవాలు



**అనందపురం మార్చ్ 1 మేజర్ న్యూస్**

ఐ సి డి ఎస్ భీమునిపట్నం ప్రాజెక్టు పరిధిలో ఆనందపురం మండలం వేములవలస గ్రామ పంచాయతీలో మహిళా దినోత్సవ వార్షికోత్సవం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిల్లలతో సైకిల్ ర్యాలీ నిర్వహించి బేటి బచావో బేటి పడావో పెళ్లికి ఎందుకు తొందర చదువుకే ముందర బాలిక చదువు ఇంటికి వెలుగు బాల్య వివాహాలు అరికట్టాలి అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి గ్రామంలో మొక్కలు నాటారు ఈ కార్యక్రమంలో భీమిలి ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పి వి వి రత్నం ఆనందపురం మండల అంగన్వాడి కార్యకర్తలు డి కాసులమ్మ, పద్మ, రమణమ్మ, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# కసింకోట ఠానలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం.

## -విద్యార్థినులకు ఓపెన్ హౌస్, మహిళా చట్టాలపై అవగాహన. -స్టేషన్ మహిళా సిబ్బందికి వైద్య పరీక్షలు.- సిఐ అల్లు స్వామినాయుడు





**కసింకోట(అనకాపల్లి), మార్చి 1, మేజర్ న్యూస్:**

జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హాఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా శనివారం కసింకోట పోలీస్ స్టేషన్ లో మహిళా సాధికారత వారోత్సవాలను నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి బాలికలను ఆహ్వానించి ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించామని సిఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పోలీసు వ్యవస్థ, చట్టాలు, బాలికల, మహిళల భద్రతకు సంబంధించినగుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి అంశాలు వివరించడమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే సహాయ హెల్ప్‌లైన్ నంబర్లు (100, 112, 181, 1098) గురించి తెలియజేశామన్నారు. అదనంగా, మహిళా పోలీస్ సిబ్బందికి వైద్య శిబిరం నిర్వహించమన్నారు. ఇందులో ఆంకాలజిస్టులు (క్యాన్సర్ నిపుణులు), గైనకాలజిస్టులు (స్త్రీ రోగ నిపుణులు) వంటి వైద్యులు పాల్గొని, మహిళా సిబ్బందికి అవసరమైన వైద్య సహాయాన్ని అందించారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసుల విధులు, మహిళా భద్రత, చట్టాలు, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన పెంచడమే లక్ష్యం. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు కె లక్ష్మణ రావు, పి మనోజ్ కుమార్, స్టేషన్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా వారం రోజులు మహిళా దినోత్సవ వేడుకలు.. సిడిపిఓ విజయకుమారి..

**కొయ్యూరు మార్చ్ 1మేజర్ న్యూస్ :**





ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారం రోజులపాటు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాల్లో ర్యాలీలు,లబ్ధిదారులు మరియు బాలికల తో కేంద్రాల్లో మొక్కలు నాటటం ,బర్త్ డే కార్యక్రమాలు, నిర్వహించారు. అలాగే కంటారం సెక్టార్ లో ఆడాకుల కార్యకర్త కు సీమంతం కార్యక్రమము నిర్వహించారు. అనంతరం డౌనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బేబీ ఫీడింగ్ రూం (తల్లులు పాలిచ్చి గదిని )ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు సునీత,బాలామని,మహాలక్ష్మి ,బీసీ శేఖర్ మరియు మెడికల్ ఆఫీసర్ లలిత అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ జాతరకు మున్సిపల్ కమిషనర్ కు ఆహ్వానం.



పలాస,మార్చి 01,మేజర్ న్యూస్.

పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ పరిధి 23వ వార్డు లో గల ఎల్లమ్మ తల్లి జాతర మహోత్సవం ఈనెల 8 తేదీ నాడు జరుగనున్న నేపథ్యంలో జాతరకు ఉత్సవ కమిటీ శనివారం మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావుకు ఆహ్వానం పలికారు.ఈ జాతర కు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు చుట్టుప్రక్కల గల మండలాల పరిధిలో ఉన్న ప్రజలు,భక్తులు తరలివచ్చి ఎల్లమ్మ తల్లి ని దర్శించుకోనున్నారు.జాతర జరుగు ప్రదేశంలో మంచినీటి సరఫరా,విద్యుత్ అలంకరణ,శానిటేషన్ మరియు ఇతర సదుపాయములు కల్పించవలసిందిగా మున్సిపల్ కమిషనర్ రామారావు ను ఆలయ అభివృద్ధి కమిటీ కోరారు.దీనిపై కమిషనర్ నడిపేన రామారావు స్పందిస్తూ పురపాలక సంఘం తరపున అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.అందు తగ్గ ఏర్పాట్లు చేయాలని పురపాలక సంఘ సిబ్బందిని మరియు ఇంజనీరింగ్ అధికారులను కమీషనర్ రామారావు ఆదేశించారు.

## అప్పన్న దేవస్థానం ఈఓగా బాధ్యతలు స్వీకరించిన కె.సుబ్బారావు



విశాఖపట్నం, మార్చి 1, మేజర్ న్యూస్

92 రోజులు సెలవు పై వెళుతున్న కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు, డిప్యూటీ కలెక్టర్, రీజనల్ జాయింట్ కమీషనర్ కె.సుబ్బారావుకి పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. కె. సుబ్బారావు,డిప్యూటీ కలెక్టర్, రీజనల్ జాయింట్ కమీషనర్, తొలిత శ్రీ సింహాద్రినాదుని దర్శించుకున్నారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ ఎస్ రాధ, సహాయకార్యనిర్వహణాధికారి ఆనంద కుమార్, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసచార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస రాజు నాదస్వర వేదమంత్రాలతో స్వాగతం పలికి ముందుగా స్వామివారిని దర్శించుకుని అనంతరం ఆలయ వేద పండితులచే వేద ఆశీర్వచనం అనంతరము ఆలయ సహాయ కార్య నిర్వహణ అధికారి ఎన్ ఆనంద్ కుమార్ స్వామివారి శేష వస్త్రముతోసత్కరించగా డిప్యూటీ కమిషనర్ రాధా, ఎఈఓ రాజేంద్రకుమార్ స్వామి వారి ప్రసాదము అందజేశారు. తదుపరి దేవస్థానం పరిపాలన విభాగపు సహాయ కార్య నిర్వహణ అధికారి కోయిల కందాలై రాజేంద్ర కుమార్ పూర్తి అదనపు బాధ్యతలు సంబంధించి ప్రొసీజర్ పూర్తి చేశారు వీరితో ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్యులు రమణా చార్యులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, సహాయ కార్య నిర్వహణ అధికారులు పర్యవేక్షణ అధికారి రమణ తదితరులు ఉన్నారు .

## రాష్ట్ర బడ్జెట్లో జిల్లాకు తీవ్ర అన్యాయం

### - సిపిఎం జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు. - కార్యవర్గ సభ్యులు కె. మోహన్.



శ్రీకాకుళం మార్చి 1 మేజర్ న్యూస్ :

శ్రీకాకుళం జిల్లా మరోసారి వెనుకకు నెట్ట బడుతుందనే నిజాన్ని ఈ బడ్జెట్ ద్వారా రుజువైందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి. గోవిందరావు, కార్యదర్శి వర్గసభ్యులు కే. మోహన్ రావు విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్లో శ్రీకాకుళం జిల్లాకి తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన ఈ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఈ బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించలేదు. వంశధార బహుద నదులు అనుసంధానం చేసి ఇచ్చాపురం వరకు సాగునీరు ఇవ్వవలసిన నేరేడు బ్యారేజీ ప్రస్తావన బడ్జెట్లో లేదని వారన్నారు. బ్యారేజ్ నిర్మాణానికి 600 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని దానికి ఒక పైసా కూడా కేటాయింపు చేయలేదని విమర్శించారు . 21 గ్రామాల ప్రజల త్యాగాలతో నిర్మించిన రిజర్వాయర్ ఒక పెద్ద చెరువుగా మిగిలిపోతుందని వారు అన్నారు. వంశధార రిజర్వాయర్ 20 టీఎంసీలు నీరు నింపితే జిల్లాలో 2,50,000 ఎకరాలకు రెండు పంటలకు నీ రు ఇవ్వొచ్చని తద్వారా జిల్లా ప్రజలకు 1000 కోట్లు నుంచి 1500 కోట్లు ఆదాయం వస్తుందని వారు అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ డబల్ ఇంజన్ సర్కారే అధికారంలో ఉంది అయినా నేరడు బ్యారేజ్ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నాగావళి వంశధార అనుసంధానం ప్రకటనలకే పరిమితమైందని వారు విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు .అచ్చన్నాయుడు ప్రాజెక్టులకు ఎందుకు నిధులు కేటాయించలేదని వారు ప్రశ్నించారు. గొట్టా బ్యారేజ్ నిర్మాణం చేసి 50 సంవత్సరాలు కావస్తుందని శిధిలా వ్యవస్థకు చేరుకుందని ఏ క్షణంలోనైనా కూలిపోయే అవకాశం ఉందని అది కూలిపోతే జిల్లా మరొక 50 ఏళ్లు వెనుకకి పోతుందని వారన్నారు. వంశధార ఆధునికరణ కోసం 1500 కోట్లు అవసరమని నిపుణులు చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క పైసాకూడా కేటాయింపు చేయలేదని విమర్శించారు. వంశధార ఆధునికరణ చేయడం ద్వారా మరో 30 వేల ఎకరాలకు నీరు అదనంగా ఇవ్వొచ్చని చివర భూములకు నీరు అందుతాద ని అని వారన్నారు. వంశధార ఆధునికరణ కోసం ఎడమ కాలువ 104 కిలోమీటర్లు కుడుకాలుగా 73 కిలోమీటర్లు దీని లైనింగ్ చేయడం కోసం 800 కోట్లు అవసరమని , షట్టర్ల కోసం 100 కోట్లు, కాలువ కు ఉన్న 250 స్ట్రక్చర్స్ ను రీ కన్స్ట్రక్షన్ చేయడానికి 300 కోట్ల రూపాయలు, పిల్ల కాలువలు మరమ్మత్తులకు 300 కోట్లు అవసరమని నిపుణులు చెబుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఒక్క పైసా కూడా కేటాయించలేదని వారు విమర్శించారు. జిల్లా అభివృద్ధి పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా మరోసారి రుజువైందని అన్నారు. వంశధార పనులకి ఆఫ్ షో ర్ కి బడ్జెట్లో కేటాయించిన నిధులు పాత బిల్లులు చెల్లింపుకు మాత్రమే సరిపోతుందని కొత్తగా పనులు చేయడానికి నిధులు సాలవని అన్నారు .ఆఫ్ షో ర్ కి ప్రస్తుతం 532 కోట్లు కేటాయింపు చేస్తే తప్ప అది పూర్తి అయ్యే పరిస్థితి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు లక్షల కోట్ల బడ్జెట్లో శ్రీకాకుళం జిల్లాకి కేటాయింపులు శూన్యమనీ అన్నారు. వంశధార ఆధునికరన కు 1500 కోట్లు కేటాయించాలని,నేరడి బ్యారేజీ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. జీడీపంటకి గిట్టుబాటు ధర ప్రకటించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, జీడి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రతి శనివారం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలి

### -పంచాయతీ విస్తరణ అధికారి భానోజీ రావు



రావికమతం మార్చి ఒకటి మేజర్ న్యూస్ :

ఇకపై ప్రతి శనివారం పారిశుధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని పంచాయతీ విస్తరణ అధికారి హెచ్. భానోజీ రావు ఆదేశించారు. మండలంలో గర్నికం గ్రామంలో శనివారం ఆయన పారిశుధ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించారు. ఈ సందర్భంగా ఆయన గృహ యజమానులతో మాట్లాడుతూ పారిశుధ్య లోపమన అనేక అంటూ వ్యాధులు అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కారణంగా వీధుల్లో చెత్తను పోయిరాదని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. తడి పొడి చెత్తను విడి విడిగా పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని చెప్పారు. చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలని పంచాయతీ కార్యదర్శి స్వామికి ఆదేశాలు జారీ చేశారు.

## కొత్త బడ్జెట్ తో రాష్ట్ర పురోగాభివృద్ధి తథ్యం.

### -ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు.



పలాస,మార్చి 01,మేజర్ న్యూస్.

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో రాష్ట్రం పురోగాభివృద్ధి సాధిస్తుందని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం పలాస లో గల తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల జీవనస్థితిగతులు మారుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.విజన్ 2020 ప్రవేశపెట్టి అభివృద్ధి సాధించిన చంద్రబాబునాయుడు ప్రస్తుతం విజన్ 2047 ప్రవేశపెడుతు దేశంలో రాష్ట్రం ప్రధమంగా ఉంచేందుకు తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. నిర్వీర్యమైన రాష్ట్రాన్ని ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు.అన్ని కులాలకు అగ్రతాంబూలం ప్రకటించారని,ఆఫ్ షోర్ రిజర్వాయరుకు గత ఏడాది రూ.30 కోట్లు, ప్రస్తుత బడ్జెట్లో రూ.90 కోట్లు ప్రకటించి జిల్లాపై ప్రేమ కనపరిచారన్నారు.విద్య, ఆరోగ్యం,త్రాగు నీరు,సాగునీరుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని,విభజిత ఆంధ్రప్రదేశ్ లో చక్కనైన బడ్జెట్ ఇదని,ప్రజలు ఈ విషయాలను గుర్తించాలని,భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో టీడీపీ నాయకులు తలగాన శంకర్,ప్రసాద్,గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారానికి చలో విజయవాడ



కొత్తూరు మార్చి 01(మేజర్ న్యూస్ )

ఆశా వర్కర్లు సమస్యలు పరిష్కారానికి రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఈ నెల 6న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని కొత్తూరు మండల యూనియన్ నాయకులు పి జయలక్ష్మి, కె జోత్స్న ,యస్ గౌరమ్మ , పిలుపునిచ్చారు. కొత్తూరు శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూఆశా వర్కర్లు కు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల యూనియన్ తో గత ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందం అమలు చేయాలని, పనిభారం తగిన వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఆశావర్కర్లు అధిక సంఖ్య లో పాల్గొని చలో విజయవాడ కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమం లో పూర్ణిమ,యస్ అప్పలమ్మ , క్రాంతికుమారి,లక్ష్మీ , సుశీలమ్మ, రెయ్యమ్మ ,తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాదరావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.

## యాత్ర సందర్భంగా భారీ బందోబస్తు: డిఎస్పీ



చీపురుపల్లి మార్చి 1 మేజర్ న్యూస్:

శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మూడు రోజులు పాటు జరనున్న సందర్భంగా భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని డిఎస్పీ ఎస్ రాఘువులు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో సిబ్బందితో ఆయన శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇద్దరు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 30 ఎస్ఐ లు, 500 మంది సిబ్బందితో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని చెప్పారు. జాతర సందర్భంగా పట్టణంలోకి అనుమతించడం వాహనాలు పట్టణంలోకి భారీ వాహనాలను అనుమతించడం లేదని రాఘువులు తెలిపారు. జాతర సందర్భం గా వాహనదారులు చీపురుపల్లి నుండి లావేరు వైపు వెళ్లే వారు వయా రావివలస జంక్షన్ నుండి తోటపల్లి కాలువ మీదగా నాగంపేట మీదుగా లావేరు వైపు మళ్ళించడమైనట్టు తెలిపారు. చీపురుపల్లి వైపు నుండి జాతరలోకి వాహనంతో వచ్చే భక్తులకు పార్కింగ్ స్థలాలు ఫోర్ వీలర్స్ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్, టు వీలర్స్ పాత కోర్ట్ , తంగుడు రామకృష్ణ ఖాళీ స్థలంలో, సబ్ జైల్ పక్కన పార్కింగ్ సదుపాయం కల్పించామని చెప్పారు. చీపురుపల్లి నుండి రాజాం వైపు వెళ్లే ప్రయాణికులకు చీపురుపల్లి రైల్వే స్టేషన్ వద్ద బస్సులు, ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. చీపురుపల్లి నుండి విజయనగరం వైపే వెళ్లే వాళ్లకు చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి బస్సులు వుంటాయని తెలిపారు.శ్రీకాకుళం నుండి వచ్చే ఆర్టీసీ బస్సులు పుర్రేయవలస జంక్షన్ వద్ద అందుబాటులో వుంటాయని తెలిపారు. లావేరు వైపు నుండి చీపురుపల్లి వైపు వెళ్ళాలి అనుకొనే వాహనదారులు పుర్రేయ వలస, చుక్క వలస, కాపు సంభం మీదగా దారి మళ్ళించామన్నారు.లావేరు వైపు నుండి ఫోర్ వీలర్స్, టూవీలర్స్ మీద వచ్చే భక్తులకు పుర్రేయవలస దగ్గర పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. జాతర జరిగే మూడు రోజులు ఎటువంటి భారీ వాహనాలు చీపురుపల్లి వైపు రాకపోకలకు అనుమతి లేదని ఆయన స్పష్టం చేశారు. ట్రాఫిక్ నిబంధనలు విధిగా వాహనదారులు పాటించాలని సూచించారు. సమావేశంలో సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదర్శ గ్రామాన్ని సందర్శించిన కలెక్టర్



కొత్తూరు మార్చి 01(మేజర్ న్యూస్ )

పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం మనుమకొండ ఆదర్శ గ్రామాన్ని పార్వతీపురం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ శనివారం సందర్శించారు. మనుమకొండ గిరిజన గ్రామం కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ క్రింద ఎంపిక చేసింది. భామిని మండలం పర్యటన లో భాగంగా కలెక్టర్ మనుముకొండ గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ఆయన పరిశీలించారు.ఈ నేపథ్యం లో తలసేమియా వ్యాధితో బాధితురాలకు పింఛన్ అందజేశారు.కాట్రగడ వద్ద గల జీడీ ప్రాసెస్ యూనిట్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అక్షర బ్రహ్మ ను పరిశీలించారు. పాలిస్ కోట గిరిజన ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యం తో నిసితంగా పరిశీలించారు.జీడిరైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. మండలం లో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు కలెక్టర్ పర్యటన లో మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కంచిలిలో పింఛన్లు పంపిణీ

కంచిలి మార్చి 1 (మేజర్ న్యూస్)



మండలములో గల కంచిలి-1 గ్రామ సచివాలయం పరిధిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో శ్రీ.వి.తిరుమల రావు, యం.పి.డి. ఓ. వారు పాల్గొని ఇదివరకే పించను పొందుతున్న పింఛన్ల దారులు చనిపోయన యెడల అటువంటి పించదారుల భార్యలకు అందించే %ంబజూశీంవ% పెన్షన్లు %మీాజ% ఎలక్షన్ కోడ్ ఈ నెల 8వ తేదీ వరకు ఉన్నందున వాటిని ప్రభుత్వం వారు మంజూరు చెయ్యలేనరీ అటువంటి లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ. ఇ.రాంబాబు,పంచాయతీ కార్యదర్శి వారు, శ్రీ.వి. గిరి,ఫీల్డ్ అసిస్టెంట్ వారు పాల్గొన్నారు.

## ఆకస్మిక తనిఖీ జిల్లా అధికారి



కంచిలి మార్చి 1(మేజర్ న్యూస్)

కంచిలి మండల పరిషత్ కార్యాలయమును శ్రీ. ఎల్. యన్.వి. శ్రీధర్ రాజా, ముఖ్య కార్యనిర్వహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, శ్రీకాకుళం వారు ఆకస్మిక తనిఖీ చేసి మండల కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి, పలు రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శ్రీ. వి. తిరుమల రావు,యం.పి.డి.ఓ. వారు, శ్రీ.హెచ్.వి.రమణ మూర్తి, పరిపాలన అధికారి, మండల పరిషత్ కార్యాలయము వారు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో విద్యార్థులకు ఓపెన్ హౌస్



నెల్లిమర్ల, మార్చి 1, మేజర్ న్యూస్:

నెల్లిమర్ల పోలీసుస్టేషన్ లో మహిళా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్ఐ బి గణేష్ పోలీసు విధులు గురించి వివరించారు. రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు, వైర్లెస్ సెట్ ఆపరేషన్ తదితర అంశాలపై ఎస్ఐ గణేష్ అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు, పలు చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి

### బొబ్బిలి రూరల్ సిఐ కె నారాయణ రావు



రామభద్రపురం మేజర్న్యూస్

చట్టాలపై ప్రతి ఒక్కరుఅవగాహన పెంపొందించుకోవాలని బొబ్బిలిసి కె నారాయణ రావు సూచించారు రామభద్రపురం పోలీస్ స్టేషన్ లో శనివారంఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు ముఖ్యంగా ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఇతర నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని కావున ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఇటీవల కాలంలో కొత్త చట్టాలు వచ్చాయని వాటిపై కూడా అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు జిల్లాలో నేరాలు అదుపుచేసి శాంతి భద్రతలుమెరుగుపరిచేందుకు ఎస్పీ వాకుల్ జిందాల్ సంకల్పం కార్యక్రమం ద్వారా మారక ద్రవ్యాల వినియోగం మహిళపై దాడులు రోడ్డు ప్రమాదాలు నివారణ గృహహింస తదితర అంశాలపై ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారని తెలిపారు స్టేషన్ పోలీస్ లు నిర్వహిస్తున్న విధులు బాధ్యతలు ఆయుధాలువినియోగంపై తదితర వాటిపై క్షణంగా వివరించారు ఈ కార్యక్రమంలో సబ్ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ఆడపిల్ల పుట్టడం ఒక వరం..

## - జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, సాధికారత అధికారిణి అనంతలక్ష్మీ.







**అనకాపల్లి, మార్చి 1, మేజర్ న్యూస్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లి జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆల్ విమెన్ అండ్ గర్ల్స్ రైట్స్ ఈక్వాలిటీ ఎంపవర్మెంట్ అను అంతర్జాతీయ మహిళా దినోత్సవ థీమ్ ను అందరికీ తెలియజేసారు. ఈ కార్యక్రమం విశాఖపట్నం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆర్జేడి చిన్మయిదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఎన్టీఆర్ హాస్పిటల్ లో గర్ల్ చైల్డ్ బర్త్స్ పురస్కరించుకుంటూ మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి కే అనంతలక్ష్మీ, ఎన్ టి ఆర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎస్ శ్రీనివాస్ రావు, టిఎస్ కే గౌతమ్ ఆప్తమాలజీ వారి చేతుల మీదుగా హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారు. అనకాపల్లి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి కే అనంతలక్ష్మీ మాట్లాడుతూ ఆడపిల్లలు పుట్టటం ఒక వరం, ఆడపిల్లల్ని బ్రతకనివ్వాలి, ఎదగనివ్వాలి, ఆడపిల్లలకి, ఉమెన్ సాధికారత గురించి చెప్తూ అప్పుడే పుట్టిన ఆడపిల్లలకు స్వయాన ఆమె చేతులతోనే కొత్త బట్టలను తొడిగారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి కే అనంతలక్ష్మీ, ఎన్ టి ఆర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ ఎస్ శ్రీనివాస్ రావు , టి ఎస్ కే గౌతమ్ ఆప్తమాలజీ ఎన్టీఆర్ హాస్పిటల్ "సఖి వన్ స్టాప్ సెంటర్" అడ్మినిస్ట్రేటర్ ఎంవీ మంజులవాణి, ఏసిడిపిఓ శశికళ, సీనియర్ అసిస్టెంట్ మోహినుద్దీన్, లైజనింగ్ అధికారిణి జయలక్ష్మి , ఎన్టీఆర్ హాస్పిటల్ సిబ్బంది, సఖి ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, డిసిపియు సిబ్బంది ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.- సిఐ. జి ఏ వి రమణ.



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్):**

సైబర్ నేరాలపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని గజపతినగరం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి ఏ వి రమణ సూచించారు. మండలంలో పెదమానాపురం గ్రామంలో శనివారం సాయంత్రం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సెల్ఫోన్ వినియోగం పెరిగిపోయిందని సెల్ఫోన్ లేనిదే ఏ పని చేయలేకపోతున్నారన్నారు. బ్యాంకు ఖాతా. పాన్ నెంబర్ ,ఆధార్ కార్డుకు, పెన్షన్కు, అన్నింటికీ సెల్ నెంబర్ అవసరంగా మారిందన్నారు. దాన్ని ఆసరాగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలకు ఏదో ఆశ చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. రుణ యాపు, డిజిటల్ అరెస్టు ,ఆన్లైన్ లింకు, వంటి రూపాలలో ఆన్లైన్ మోసాలకు పాల్పడుతున్నారు అన్నారు. సైబర్ నేరాలు, ర్యాగింగ్, మత్తు పదార్థాల పట్ల, ముఖ్యంగా యువత , విద్యార్థులు అవగాహన కలిగ ఉండాలని, అలాగే చెడు వ్యసనాల బారిన పడినవారితో స్నేహానికే దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జయంతి, గ్రామ పెద్దలు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**నర్సీపట్నం మార్చి 1 మేజర్ న్యూస్:**

గంజాయి ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీస్ ప్రత్యేక చర్యలు చేపడుతుంది అందులో భాగంగా నర్సీపట్నం శివారు ప్రాంతంలో శనివారం రాత్రి నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టారు. వివిధ వాహనాలను శిక్షణ పొందిన జాగిలంతో( డాగ్స్ స్కాడ్) తనిఖీలు చేయించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ రేవతమ్మ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు, డిఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, మాదకద్రవ్యాలను అరికట్టడానికి డాగ్ స్క్వాడ్ కృషి చేస్తుందని తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాలు రవాణా చేసిన అమ్మకాలు చేసిన కొనుగోలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## చంద్రబాబు అనుభవం, మేధస్సు రాష్ట్రానికి అవసరం



**చీపురుపల్లి మార్చి 1 మేజర్ న్యూస్:**

సుధీర్ఘ పాలనా, రాజకీయ అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుభవం, మేధస్సు రాష్ట్రానికి ఎంతో దోహద పడుతుందని శాసన సభ్యులు కిమిడి కళా వెంకటరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని అక్షర క్రమంలోనే కాకుండా సంక్షేమం, అభివృద్ధిలో దేశంలోనే ప్రథమ స్థానంలో వుంచుతారాన్నారు. రూ.మూడు లక్షల పై చిలుకుతో రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వ్యవసాయానికి రూ.37 వేల కోట్లతో ప్రత్యేక బడ్జెట్ కేటాయించడం దేశంలో ఇదే ప్రథమమన్నారు. ఇందులో వ్యవసాయ శాఖలో ఆదునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి రూ.1,250 కోట్లు కేటాయించారని చెప్పారు. గత వైసీపీ పాలనలో వ్యవసాయం పతనమైందని, గత ఐదేళ్ల పాలనలో రైతుల బకాయిలను ఒక్కొక్కటిగా చెల్లిస్తూనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న విషయం వైసీపీ నాయకుల కళ్ళకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఏం మాట్లాడాలో తెలియక దెయ్యాలు వేదాలు వల్లించిన చందాన వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రూ.9 వేల కోట్లతో వచ్చే ఆర్థిక సంవత్సరానికి రహదారుల నిర్మాణం పూర్తి చేసేందుకు ఆర్ అండ్ బీ కి నిధులు కేటాయించినట్టు చెప్పారు. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఏదైతే హామీలను ఇచ్చిందో సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నప్పటికీ వైసీపీ నాయకులకు కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను పెన్షన్ల పెంపుదల, ఉచిత గ్యాస్ సిలిండర్లు, భూ సవరణ చట్టం రద్దు, త్వరలో అమలు చేయనున్న తల్లికి వందనం పథకాలు వంటివి ప్రతిపక్ష నాయకులకు కనిపించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక అసెంబ్లీలో ఇరిగేషన్ ప్రాజెక్టు అన్నింటినీ పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహారాష్ట్ర, గుజరాత్ తరహా లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని రైతు సంక్షేమం ద్వారా ముందుకు తీసుకెళ్లడానికి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం కృషి జరుపుతుందన్నారు. వ్యవసాయ అభివృద్ధి కోసం రూ.37 వేల కోట్లను కేటాయించిన చంద్రబాబునాయుడు తో పాటు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఈ సందర్భంగా కళా వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. చీపురుపల్లిలో జరగనున్న శ్రీ అమ్మవారి జాతర మహోత్సవాలను ఎటువంటి అసౌకర్యాలు కలవకుండా మూడు రోజులు పాటు విజయవంతంగా పూర్తి చేయాలి అన్నారు. భక్తులంతా జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది యాత్ర విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కళా వెంకట్రావు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కె త్రిమూర్తుల రాజు, గవిడి నాగరాజు, రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, విసినగిరి శ్రీనివాసరావు, పైలా బలరాం, సారేపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శనివారం ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలి

### - పంచాయతీ విస్తరణ అధికారి భానోజీ రావు



**రావికమతం మార్చి ఒకటి మేజర్ న్యూస్ :**

ఇకపై ప్రతి శనివారం పారిశుధ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించాలని పంచాయతీ విస్తరణ అధికారి హెచ్. భానోజీ రావు ఆదేశించారు. మండలంలో గర్నికం గ్రామంలో శనివారం ఆయన పారిశుధ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించారు. ఈ సందర్భంగా ఆయన గృహ యజమానులతో మాట్లాడుతూ పారిశుధ్య లోపమన అనేక అంటూ వ్యాధులు అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కారణంగా వీధుల్లో చెత్తను పోయిరాదని తెలిపారు. డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయరాదని సూచించారు. తడి పొడి చెత్తను విడి విడిగా పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని చెప్పారు. చెత్తను సంపద తయారీ కేంద్రానికి తరలించాలని పంచాయతీ కార్యదర్శి స్వామికి ఆదేశాలు జారీ చేశారు.

## కొత్త బడ్జెట్ తో రాష్ట్ర పురోగాభివృద్ధి తథ్యం.

### -ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు.

**పలాస,మార్చి 01,మేజర్ న్యూస్.**



కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తో రాష్ట్రం పురోగాభివృద్ధి సాధిస్తుందని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు ఆశాభావం వ్యక్తం చేశారు.శనివారం పలాస లో గల తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల జీవనస్థితిగతులు మారుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేసారు.విజన్ 2020 ప్రవేశపెట్టి అభివృద్ధి సాధించిన చంద్రబాబునాయుడు ప్రస్తుతం విజన్ 2047 ప్రవేశపెడుతు దేశంలో రాష్ట్రం ప్రథమంగా ఉంచేందుకు తీవ్ర కృషి చేస్తున్నారన్నారు. నిర్వీర్యమైన రాష్ట్రాన్ని ఆర్థిక పురోభివృద్ధి సాధించే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు.అన్ని కులాలకు అగ్రతాంబూలం ప్రకటించారని,ఆఫ్ షోర్ రిజర్వాయరుకు గత ఏడాది రూ.30 కోట్లు, ప్రస్తుత బడ్జెట్లో రూ.90 కోట్లు ప్రకటించి జిల్లాపై ప్రేమ కనపరిచారన్నారు.విద్య, ఆరోగ్యం,త్రాగు నీరు,సాగునీరుకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని,విభజిత ఆంధ్రప్రదేశ్ లో చక్కనైన బడ్జెట్ ఇదని,ప్రజలు ఈ విషయాలను గుర్తించాలని,భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. సమావేశంలో టీడీపీ నాయకులు తలగాన శంకర్,ప్రసాద్,గాలి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతరకు అంతా సిద్ధం

### -నేటి నుంచి మూడు రోజులు యాత్ర.... -540 మందితో భారీ పోలీసు బందోబస్తు....-.ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి..









**చీపురుపల్లి మార్చి 1 మేజర్ న్యూస్:**

ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి యాత్రకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి ఏడాది శివరాత్రి వెళ్లిన మొదటి ఆదివారం నుంచి మూడు రోజుల పాటు చీపురుపల్లిలో జరగనున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు సంబంధించి ఏర్పాట్లను నిర్వాహకులు పూర్తి చేశారు. పట్టణ పరిధిలోని ప్రధాన రహదారి శ్రీనివాస థియేటర్ జంక్షన్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు, మూడు రోడ్ల కూడలి నుంచి అమ్మవారి ఆలయం వరకు రహదారికి ఇరువైపుల విద్యుత్ దీపాలంకరణలను పూర్తి చేశారు. స్థానిక పోస్ట్ ఆఫీస్ ప్రాంగణం ఎదురుగా, టీటీడీ దేవస్థానం వద్ద విద్యుత్ దీపాలంకరణ లతో భారీ కటౌట్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా రావివలస కూడలి, అమ్మవారి ఆలయ ప్రాంగణం ముఖద్వారం, పుర్రేయవలస జంక్షన్ వద్ద భారీగా విద్యుత్ కాంతుల కట్ఔట్ లను ఏర్పాటు చేశారు. చీపురుపల్లి మూడు రోడ్ల కూ డలి నుండి అమ్మవారి జాతర నిర్వహించే లావేరు రోడ్ ప్రధాన రహదారికి ఇరువైపులా భారీ సెట్టింగ్ లతో విద్యుత్ అలంకరణలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా లావేరు రోడ్డు జంక్షన్ నుండి కోట దుర్గ గుడి ప్రాంతం వరకు కూడా విద్యుత్ దీపాలను పూర్తి చేశారు. జాతర ప్రాంగణంలో మూడు రోజులపాటు వచ్చే లక్షలాదిమంది భక్తులకు వినోదం అందించేందుకు వినోద కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రత్యేకించి జైంట్ వీల్, చిన్నపిల్లల ఆటపాటలు సరదాల కొరకు వినోద కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. వినోద కార్యక్రమాలు జరిగే ప్రాంగణంలో ఎటువంటి తొక్కిసలాటలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకున్నారు. యాత్రలో వినోద క్రీడా ప్రాంగణాలలో బెట్టింగ్ వంటి నిషేధిత ఆటలు జరగకుండా పోలీసులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు..దర్శన టిక్కెట్ ధరలు.....అమ్మవారిని భక్తులు ఉచిత దర్శనాలతో పాటు రూ.100, 50, 20, 10 టిక్కెట్ ధర చెల్లించి ఆయా క్యూ లైన్లో వెళ్లి దర్శించుకోవచ్చు. ప్రశాంత వాతావరణంలో భక్తులు అమ్మవారిని దర్శించుకొనే విధంగా బారికెడ్లతో క్యూలైన్లు ఏర్పాటు చేశారు.......అమ్మవారిని భక్తులు కొలిచే పూజా వివరాలు.....మూడు రోజులపాటు జరిగే అమ్మవారి యాత్రలో ఆలయ అర్చకులు ఎ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహిస్తారు. ఆదివారం ఉదయం ఐదు గంటలకు నేత్రోత్సవం, ఏడు గంటలకు జంగిల్లతో పాలధార ఉత్సవం, మధ్యాహ్నం మూడు గంటల నుంచి ఘటాల ఊరేగింపు, ప్రభ సంబరాలు, శోభాయాత్ర నిర్వహిస్తారు. సోమవారం (3వ తేదీన) ఉదయం ఆరు గంటల నుంచి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తారు. మంగళవారం (4వ తేదీన) ఉదయం శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి అక్కచెల్లెళ్లుగా పిలవబడే అసిరితల్లి, భాగిరేతమ్మ, కోటదుర్గ అమ్మవార్లకు పసుపు, కుంకుమ చెల్లించి పూజలు నిర్వహిస్తారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి అమ్మవారి ఘటోత్సవం, శోభాయాత్ర, నృత ప్రదర్శనలు నిర్వహిస్తారు......540 మందితో పటిష్ట బందోబస్తు.....శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర సందర్భంగా నాలుగు లక్షల మంది భక్తులు హాజరవుతారని పోలీసులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా సుమారు 540 మంది పోలీసు అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. వారిలో ఇద్దరు డీఎస్పీలు, 8 మంది సీఐ లు, 30 మంది ఎస్ఐ లు, 500 సిబ్బంది వున్నారు. పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు

# అభివృద్ధి బాటలో సారవకోట మండలం సర్వసభ్య సమావేశం



**సారవకోట, మార్చి 1, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే బి రమణమూర్తి శనివారం ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామీణ కనెక్టివిటీ రోడ్లుకు మరియు మండలంలో పలు రహదారులకు కొన్ని కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి పరిచారని తెలియజేశారు అలాగే మండల పరిషత్ కొత్త కార్యాలయం భవనానికి నిధులు మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారు రైతులు ధాన్యము అమ్మకం విషయంలో అవగాహన లేక ధాన్యము రైస్ మిల్లర్స్ కి అప్పుజెప్పి బిల్లులు అప్లోడ్ చేయించ లేకపోవడం వలన ధాన్యం నిల్వ ఉండిపోయిందని ఈ విషయంలో సివిల్ సప్లై శాఖ వారికి ఉన్నతస్థాయి అధికారులకు పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కి తెలియజేశానని చెప్పారు ఎంపీపీ కూర్మినాయుడు మాట్లాడుతూ కోపరేటివ్ సొసైటీ కార్యాలయ నూతన భవనానికి ఐదు సెంట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు మండల పరిషత్ నిధుల నుండి నీటి ఎద్దడి సమస్య లేకుండా నిధులు కేటాయిస్తారని తెలిపారు మండల పరిషత్ బడ్జెట్ ప్రతిపాదనలు ఒకటి పాయింట్ 15 కోట్లు ప్రతిపాదనలు పంపించారన తెలిపారు గుంపాడు వీఆర్వో విధులు నిర్వహణలో సక్రమంగా చేయడం లేదని సర్పంచ్ లు బమ్మిడి నాగరాజు పాడాను కృష్ణారావు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తహసిల్దార్ విజయలక్ష్మి కిన్నెరవాడ విఆర్ఓకి ఇన్చార్జి బాధితులు అప్పచెప్పారని తెలిపారు ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ 56 పనులకు ప్రతిపాదనలు పపించారని తెలిపారు కాలనీ ఇళ్లకు 1664 కొత్త దరఖాస్తులు వచ్చేయని ఏఈ హౌసింగ్ వైకుంఠ రావు తెలిపారు ఉద్యానవన పంటలకు స్పింకులర్లకు దరఖాస్తు చేసుకుంటే 50 శాతం సబ్సిడీపై పనిముట్లు లబ్ధి పొందచ్చని ఆయిల్ ఫామ్ రైతులు 50 అకరంలో ఉన్న చోట ఆయిల్ ఫామ్ చెట్లు పెంచుకుంటే వ్యవసాయంతో పాటు అదనంగా లాభం పొందవచ్చని తెలిపారు విద్యా శాఖలో ప్రభుత్వం నుండి కొన్ని మార్పులు జరుగుతున్నట్లు ఎంఈఓ ఎంవి రమణ తెలిపారు మధ్యాహ్నం భోజనం పథకంలో నేను పట్ల కొన్ని మార్పులు జరిగాయని తెలిపారు విద్యార్థులకు ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం మే నెలలో నిధులు మంజూరు చేయిస్తారని తెలిపారు గుమ్మ పాడు పంచాయతీ పరిధిలో వీధిలైట్లు అమర్చడానికి విద్యుత్ శాఖ స్థానిక సిబ్బంది అందుబాటులో లేరని సర్పంచ్ నాగరాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఏఈ సిబ్బందికి పంపిస్తారని తెలియజేశారు 104 వాహనం అక్కివలస గుంపాడు 2 గ్రామాలకు వచ్చి వైద్య సేవలు అందించాలని సర్పంచ్ బామ్మర్ది కోరగా వైద్యులు సరి చేయిస్తానని చెప్పారు అవలంగి పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ సిబ్బంది చెరువుల్లో మట్టి పనులు చేయించి రహదారులు వెంబడి మట్టి వేయించేసి రహదారులు మూతపడేటట్లు పనులు చేయిస్తున్నారని సర్పంచ్ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించగా సర్పంచులు ఎంపీటీసీలు మండల ప్రత్యేక అధికారి లోకనాథం ఎంపీడీవో పి వివిఎం మోహన్ కుమార్ తహసిల్దార్ విజయలక్ష్మి మండల స్థాయి అధికారులు వ్యవసాయ అధికారి కే సి హెచ్ వెంకట్రావు ఎంఈఓ ఎంవి రమణ ఇరిగేషన్ ఆర్డబ్ల్యూఎస్ హౌసింగ్ ఎలక్ట్రికల్ ఏఈ లు లోకేష్ మధు వైకుంఠ రావు రమేష్ వైద్యశాఖ వైద్యులు సుధారాణి దేవిక ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఫ్యాన్ల వితరణ

**పూసపాటిరేగ, మార్చి 1, మేజర్ న్యూస్:**
తాము చదువుకునే పాఠశాలకు గతంలో మౌలిక సదుపాయాలు కరువయ్యావ ని, పాము పడే ఇబ్బందులు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు 2005 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు ఫ్యాన్లను వితరణగా శనివారం అందజేశారు. పూసపాటిరేగ జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు రుణం తీర్చుకోవాలన్న సంకల్పంతో పాఠశాలకు ఫ్యాన్లు అవసరమని గుర్తించి పాఠశాలకు అవసరమైన మొత్తం 32 ఫ్యాన్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలివాడ శంకర్రావు, సహచర ఉపాధ్యాయులకు అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలకు దీటుగా ఉండాలన్న ఉద్దేశంతో పాఠశాలకు అవసరమైన ఫ్యాన్లను సమకూర్చినట్లు పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేసేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తాం అన్న భరోసాను పూర్వ విద్యార్థులు వ్యక్తం చేశారు.



# జిల్లాస్థాయి క్విజ్ పోటీల్లో విజేతలు



**సారవకోట, మార్చి 1, మేజర్ న్యూస్:**
సారవకోట మండలం మదనాపురం గ్రామం ప్రాథమిక పాఠశాల వద్ద జిల్లా స్థాయి కీస్ పోటీలు పలు సబ్జెక్టులపై ప్రతిభ కనబరిచేందుకు మూడు నాలుగు ఐదు తరగతులు విద్యార్థులు క్విజ్ పోటీలు నిర్వహించగా 69 పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు ఇందులో ప్రథమ స్థానము ద్వితీయ స్థానము నాలుగవ స్థానము 8వ స్థానము సంతబొమ్మాళి మండలం సంతబొమ్మాళి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు మూడవ స్థానం జలుమూరు మండలం దరివాడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు 5వ స్థానం సారవకోట మండలం చీడిపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు 10వ స్థానము సారవకోట మండలం చరణ్ దాసుపురం మరియు నవతల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు.

# ఘనంగా నిర్వహించిన సైన్స్ దినోత్సవం

**సారవకోట, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:**
సారవకోట మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలైన సారవకోట చిన్న కిట్టాలపాడు బుడితి అలుదు మరియు యూపీ పాఠశాలలు నవతల పెదలంబ కిడిమి కిన్నెర వాడ తదితర పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ పితామహుడు సర్ సివి రామన్



చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసే పూలమాలలు వేసి నివాళులర్పించి విద్యార్థులచే సైన్స్ పై ప్రాజెక్టులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించి తిలకించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎంవి రమణ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు స్థానిక హెచ్ఎం లో సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.

# రైళ్లలో ప్రయాణికుల భద్రతకు బలోపేతం

**- అంతర్ రాష్ట్ర సమన్వయ సమావేశంలో రైల్వే డి.ఎస్.పి రామచంద్రరావు**

**ఆమదాలవలస, మార్చి 1, మేజర్ న్యూస్**
రైళ్లలో ప్రయాణికుల భద్రతను మెరుగుపరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రైల్వే డీఎస్పి పి. రామచంద్రరావు అన్నారు. విశాఖపట్నంలో అంతర్రాష్ట్ర సమన్వయ సమావేశాన్ని రైల్వే పోలీసులకు శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన శ్రీకాకుళం, పలాస కు చెందిన రైల్వే పోలీసులు, ఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు మార్గాలు, రద్దీ గల స్టేషన్లలో భద్రతను బలోపేతం చేయాలని తెలియజేశారు. కీలకమార్గాల్లో గస్తీని నిర్వహించడంతోపాటు మహిళా భద్రతను పెంపొందించాలని సూచించారు. రైల్వే స్టేషన్లలో నిరంతరం నిఘా పెంచేందుకు సీసీ కెమెరాలను విస్తృతంగా వినియోగించాలని సూచించారు. దొంగతనాలు, మాదకద్రవ్యాల వంటి నేరాల నివారణకు పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా అవగాహన కల్పించాలన్నారు. రైళ్లలో మహిళా కంపార్ట్మెంట్లలో అనధికార ప్రవేశాన్ని నిరోధించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని చెప్పారు. రైళ్లలో టెక్నాలజీ ఆధారిత భద్రతా మార్గాలను విస్తరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని చర్చించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నివారించడానికి ఎదుర్కొనే వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించారు. రైల్వే ప్రయాణికుల భద్రతను మరింత బలోపేతం చేసేందుకు రైల్వే అధికారుల ద్వారా అనేక సంస్కరణలను ప్రవేశపెట్టేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# పెన్షన్ల పంపిణీ పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

**ఆమదాలవలస, మార్చి 1, మేజర్ న్యూస్**
ఆమదాలవలస పట్టణం మెట్టెక్కివలసలో గల 10,11 వార్డుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ బాలాజీ ప్రసాద్ శనివారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం పెన్షన్ పంపిణీ ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం అవుతుందని లబ్ధిదారులకు తెలిపారు. ప్రతి ఇంటికి సచివాలయం సిబ్బంది వచ్చి పెన్షన్ అందజేయడం జరుగుతుందన్నారు. ఉదయం నుంచి పంపిణీ జరిగేలా ప్రభుత్వం తగిన యాప్ ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులు ఈ మార్పును గమనించి పెన్షన్లు పొందాలని సూచించారు. కొన్ని కారణాల వలన పెన్షన్ తీసుకొని లబ్ధిదారులకు సోమవారం పూర్తిస్థాయిలో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.



# మోసపూరిత బడ్జెట్‌తో ప్రజలకు మోసం

**- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్**




**ఆమదాలవలస, మార్చి 1, మేజర్ న్యూస్**
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో అభివృద్ధి, సంక్షేమం విస్మరించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం మీడియాతో ఆయన మాట్లాడారు. బడ్జెట్ లో అమరావతి అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబు బడ్జెట్ అమలు చేశారన్నారు. మొదటి సంవత్సరం సూపర్ సిక్స్ ను అటకెక్కించిన చంద్రబాబు, రెండో సంవత్సరం కూడా సూపర్ సిక్స్ లోని ఆడబిడ్డనిధి, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు హామీలను అటకెక్కించి, అమలు చేస్తామన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు సగం సగం నిధులను మాత్రమే కేటాయించిందని అన్నారు. 50 సంవత్సరాలకే బీసీలకు పెన్షన్ ఇస్తానన్న చంద్రబాబు ఇప్పుడు ఆ పథకాన్ని ఎగ్గొట్టారన్నారు. ఇప్పటికే తొలగించిన1లక్ష 20 వేల పెన్షన్లతో పాటు మరో 10 లక్షల సామాజిక పెన్షన్లు తొలగింపునకు బడ్జెట్లో కేటాయింపులు తగ్గించారని ఇదంతా పేదవారి పొట్ట కొట్టడమేనని అన్నారు. దీపం పథకానికి తూట్లు పొడిచే విధంగా బడ్జెట్లో తక్కువ మొత్తం కేటాయించి, ఉద్యోగులకోసం ఐఆర్, పీఆర్సీ వంటి ప్రస్తావనలే బడ్జెట్లో లేవని చెప్పారు. అప్పులు చేసి రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి నాశనం చేసి శ్రీలంక గా మారుస్తున్నారని బీరాలు పలికిన చంద్ర బాబు 2025-2026కు గాను 1లక్షా 4 వేల కోట్లు అప్పులు చేస్తామని బడ్జెట్ లో పెట్టారని, ఇలా అప్పుచేసిన మొత్తాన్ని రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి, ఉపాధి, సంక్షేమం కోసం ఉపయోగించకుండా తన రియల్ ఎస్టేట్ అభివృద్ధికోసం అమరావతిలో పెడుతున్నారని విమర్శించారు. అమరావతి కోసం 48 వేలకోట్లు టెండర్లు పిలిచారని, దీని బట్టి చంద్రబాబు రాష్ట్రాన్ని గాలికి వదిలి, ఒక్క అమరావతి మీదనే దృష్టి పెట్టి తన సంపద అభివృద్ధి చేసుకుంటున్నారని తెలిపారు.

# క్విజ్ పోటీలలో విజేతలుగా సంతబొమ్మాళి విద్యార్థులు



**సంతబొమ్మాళి, మార్చి 1,మేజర్ న్యూస్ :**
జాతీయ సైన్స్ డే సందర్భంగా సారవకోట మండలం మదనాపురం ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినటువంటి జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో సంతబొమ్మాళి ఆదర్శ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో వరుసగా ప్రథమ, ద్వితీయ, నాలుగు, ఎనిమిదవ స్థానాలు క్రైస్తవ చేసుకొని విజయడంకా మ్రోగించారు.. పాఠశాలకు చెందిన కొయ్యన మోహన్, కానూరు నవ్యశ్రీ, కొన్న వర్షిని, దూబ రోహిత్ కుమార్ ప్రథమ బహుమతిని గెలుచుకోగా , తంగి ప్రియాంక, చింతలపూరి ప్రణీత, ముద్దాడ నితీష్, కొన్న యతీష్ ద్వితీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. అలాగే ఫంగసాత్విక, కానూరు తరుణ్ చంద్, కొన్న ధరణిధర్, మొండి ఉదయ్ కుమార్ 4వ బహుమతిని, సిర్ల జ్యోత్స్న, తిప్పాన దుర్గాప్రసాద్, కొన్న లోహిత, కొన్న ధరణి 8వ బహుమతిని గెలుచుకున్నారు.. మొదటి బహుమతిగా రూ.3333/- నగదు, షీల్డ్ ,సర్టిఫికెట్ పొందారు. ద్వితీయ బహుమతిగా రూపాయలు 2222/- నగదు, షీల్డ్ ,సర్టిఫికెట్ పొందారు. 4వ బహుమతిగా రూపాయలు 558/- నగదు, షీల్డ్, సర్టిఫికెట్ పొందారు. 8వ బహుమతిగా రు.216/- నగదు, షీల్డ్, సర్టిఫికెట్ పొందారు. విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారులు జే చిన్నవాడు డి అర్జునుడు... గ్రామ పెద్దలు కూచెట్టి కాంతారావు, మెండ అప్పారావు, పప్పు కృష్ణారావు, అల్లు రమేష్ కుమార్ మరియు పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ చింతలపూరి అప్పారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగూరు రామారావు, ఉపాధ్యాయులు లఖినాన వెంకటరమణ, నరసింహమూర్తి, హరిప్రసాద్, ఆనందరావు, సిమ్మన్న, మయూరి, భవాని, రోజారమణి, రజిని, పావని, ప్రవల్లిక, షాలిని పాల్గొన్నారు.

# వాడి వేడి గా సర్వ సభ్య సమావేశం

## పాల్గొన్న ఎమ్మెల్సీ రఘు రాజు

**లక్కవరపుకోట, మార్చి 1, మేజర్ న్యూస్**
ఎల్ కోట మండల సర్వసభ్య సమావేశం శనివారం వాడి వేడిగా జరిగింది ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్బంగా ఎంపీడీఓ అప్పారావు గత జనరల్ బాడీ తీర్మానాలు వాటి ప్రగతిని సభకి వివరించారు ఈ సమావేశం లో పలు అంశాలపై స్వపక్ష ప్రతిపక్ష సభ్యులు మధ్య వాగ్వాదం చర్చ వాడి వేడిగా జరిగింది ఎంపీటీసీ యడ్ల కిషోర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉండగానే మండలములో కొత్త అభివృద్ధి పనులు ఎలా ప్రారంభిస్తారని దీనికి అధికారులు సమాధానం చెప్పాలన్నారు అధికారం ఉందని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారన్నారు సర్పంచ్ లకి తెలియకుండా అధికారులు డం చట్ట విరుద్ధం అని కిశోర్ అన్నారు ఈ సందర్బంగా తలారీ సర్పంచ్ భర్త గుమ్మడి ప్రసాద్ వైసీపీ అధికారం లో వున్నప్పుడు ఉపాధి పనులే కాకుండా ఉపాధి మెట్లను తమకి నచ్చిన వారినే అప్పటి టీడీపీ సర్పంచ్ లకి తెలియకుండా చేసుకున్నారని అలాగే టీడీపీ వాళ్ళు అని చెప్పి కొందరిని ఉద్యోగాల్లోంచి తొలగించేసారు అని ఇలా అనేకం చేసి ఇప్పుడు న్యాయం ధర్మం కోసం మాట్లాడటం సరి కాదు అన్నారు తప్పు చేసిన వారిని తప్పించాము తప్పితే అన్యాయంగా ఎవరిని తొలగించలేదు అని ఎంపీపీ అన్నారు తామరా పల్లి సర్పంచ్ మచ్చు భాస్కర్ తమ ప్రాంతం లోని మా మహామాయ స్టీల్ ఎక్స్ చెంజి ఇండియా ఫ్యాక్టరీ లనుంచి విడుదల అయ్యే పొల్యూషన్ కారణంగా నీరు గాలి నెల మొత్తం పొల్యూషన్ తో నిండి పోతున్నాయి అని పొల్యూషన్ నివారణకు చర్యలు తీసుకోవాలి అని సభ దృష్టికి ఎమ్మెల్సీ తీసుకు రాగా ఎమ్మెల్సీ స్పందిస్తూ అందరం కలిసికట్టుగా ఒక మాట పై ఉంటే ఈ సమస్యకి పరిస్కారం తీసుకు రాగలం అన్నారు ఇళ్ల వివిధ గ్రామాల సమస్యలు ఎంపీటీసీ లు సర్పంచ్ లు సభదృష్టికి తీసుకు వచ్చారు వాటికీ ఆయా శాఖల అధికారులు సామదానము చెప్పారు ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మండల వైస్ ఎంపీపీ ఆవాల శ్యామల వైస్ ఎంపీపీ 2 శ్రీను రాజు ఎంపీడీఓ అప్పారావు యువోపీ ఆర్ డి కుమార్ పంచాయతీ రాజ్ జీ ఈ వీరలక్ష్మి ఉపాధి ఏపీవో విజయలక్ష్మి వెలుగు ఎపిఎం శ్రీనివాసరావు ఎంఈఓ 2 సూర్యనారాయణ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ కే సన్యాసిరావు హౌసింగ్ ఏఈ కొంతమంది మండల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.



# ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు




**సంతబొమ్మాళి, మార్చి 1, మేజర్ న్యూస్ :**
మండలంలో నౌపడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 132 మంది విద్యార్థులకు గాను 127 మంది పరీక్షల పరీక్షలకు హాజరు కాగా ఇందులో ఐదుగురు గైర్హాజర్ అయ్యారు . సిఎస్ గా నారాయణరావు, డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా నాగేశ్వరరావు వ్యవహరించారు.

# రోడ్డు నిర్మాణ పనులు నిలిపివేయడం అన్యాయం

**అరకులోయ,మార్చి1, మేజర్ న్యూస్:**
నూతన రహదారి నిర్మాణ పనులను అటవీశాఖ అధికారులు నిలిపివేయడం అన్యాయమని ఆదివాసీ ఆదిమ జాతి గిరిజనులు (పి వి టి జి) పేర్కొన్నారు. అర్ధాంతరంగా నిలిపివేసిన రహదారి నిర్మాణ పనులు మళ్లీ ప్రారంభించేందుకు వీలుగా అటవీ అధికారులు వెంటనే అనుమతి ఇవ్వాలని ఆదివాసీ ఆదిమ జాతి గిరిజనులు డిమాండ్ చేశారు. రిజర్వు ఫారెస్ట్ ఏరియాలో రహదారి నిర్మించరాదంటూ అటవీశాఖ అధికారులు రోడ్డు నిర్మాణ పనులు నిలిపి వేయడాన్ని నిరసిస్తూ ఆదివాసీ ఆదిమ జాతి గిరిజనులు శనివారం ఆందోళన చేపట్టారు. రోడ్డు నిర్మించాల్సిన ప్రదేశంలో ఆదిమ జాతి గిరిజన కుటుంబాలు ఊరేగింపుగా వచ్చి అటవీశాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. రహదారి సౌకర్యం లేక అవస్థలు పడుతున్న తమ దీనస్థితిని గుర్తించిన ప్రభుత్వం లింబగుడ గ్రామం నుంచి దండబాడు గ్రామం వరకు నూతన రోడ్డు నిర్మాణానికి 90 లక్షల రూపాయలు మంజూరు చేసిందని, దీంతో రోడ్డు నిర్మాణాలు పనులు ప్రారంభించామని, రెండు రోజులుగా రోడ్డు నిర్మాణ పనులు జోరుగా జరుగుతుండగా అటవీశాఖ అధికారులు రహదారి నిర్మాణానికి అభ్యంతరం తెలపడం దారుణమని వారు వాపోయారు. రహదారి నిర్మాణ పనులను అటవీశాఖ అధికారులు నిలిపివేసిన విషయాన్ని సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ చిన్నబాబు దృష్టికి తీసుకువెళ్లిన అనంతరం ఆందోళనకు దిగినట్టు ఆదివాసీ ఆదిమ జాతి గిరిజనులు విలేకరులకు తెలిపారు. రోడ్డు నిర్మాణానికి అనుమతి ఇవ్వకుండా జాప్యం చేస్తే ఆందోళనను తీవ్రతరం చేస్తామని గిరిజనులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లింబగుడ,దండబాడు గ్రామాలకు చెందిన ఆదివాసీ ఆదిమ జాతి గిరిజన పెద్దలు పాంగిరాజు,మధు,రంజిత్,బాబురావు, సింగో,సుంకర,సరుబు తదితరులు పాల్గొన్నారు.

